ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 11, అక్టోబర్ 2025 16 పేజీలు






## సమాచార హక్కు చట్టం - ప్రజల హక్కుల పరిరక్షణకు శక్తివంతమైన సాధనం

కలెక్టర్ జితేష్ వి. పాటిల్

16వ పేజీలో...



# దక్షిణ అయోధ్యకు..నూతన శోభ

**కొత్తగూడెం, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** దక్షిణ అయోధ్య భద్రాద్రి సీతారామచంద్రస్వామి ఆలయానికి నూతన శోభ సంతరించుకోనుందని ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పనులు శరవేగంగా చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో పాటు ఆలయ అభివృద్ధి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు దిశ నిర్దేశం చేశారు.

- భద్రాద్రి రామాలయం అభివృద్ధి పనులకు వేగం పెంచాలి
- ఆలయ విస్తరణ, ప్రాకార నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి
- టిటిడి ఆధ్వర్యంలో ఖమ్మంలో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం
- సోమవారం స్థల పరిశీలన,త్వరలో పనులు ప్రారంభం
- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో మంత్రి"తుమ్మల" సమీక్ష


2వ పేజీలో...

# బిగ్‌బాస్ స్కెచ్‌తోనే బిఆర్ఎస్ సంక్షోభమా?




**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో., ఎవరు ఏ పార్టీ పంచన చేరతారో., స్వలాభం కోసం ఏరోజున తానున్న ప్రస్తుత పార్టీ తల తెగ నరుకుతారో.,ఎవ్వరూ చెప్పలేరు కదా. అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ ఇప్పుడీ సమస్యలతోనే అతలాకుతల మవుతున్నది. లీడర్ల అనుకూల వ్యతిరేక వర్గాలుగా విడిపోయిన బలమైన "క్యాడర్ అసమ్మతి" కుతకుతలాడిపోతున్నది. ఎవరిని మందలించాలో.. ఎవరిని ఎలా సముదాయించి తిరిగి అక్కున చేర్చు కోవాలో అంతుచిక్కక పైస్థాయి తల్లడిల్లుతున్నది. సహజంగా అధికార పార్టీ మీద ఏర్పడే వ్యతిరేకతని తమకు అనుకూలంగా పోగేసుకోవాల్సిన దశలో పార్టీలోని ఈ అంతర్గత సంక్షోభాలు., ఏదోరోజు పుంజుకుని ముందుకెళ్ళాల నుకుంటున్న నేతలకు నిరాశ మిగులుస్తున్నాయి. ఐతే ఇక్కడో విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించాలి.



2లో..

- పార్టీ ని బలహీనపరచే ప్రయత్నం మొదలైందా
- కుట్రని అధిష్ఠానం ముందుగానే పసిగట్టినట్లు వార్తలు
- అస్థిరపరచే చర్యలు సహించవద్దని అగ్రజుని ఆదేశం
- దసరా నాటి పర్యవసానాల వెనుక భారీ సమాలోచనలు
- పేటలో కూటమికి ఊపిరిపోసే ప్రణాళిక అమలుకాబోతున్నదా

## నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు



2వ పేజీలో...

**ఖమ్మం వైద్య విభాగం,అక్టోబర్ 10(ప్రభాతవార్త)**

ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖను జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. పి.హెచ్.సి. లలో పని చేసే ప్రతి సిబ్బంది అటెండెన్స్ ఆన్ లైన్ చేసి 100 శాతం మానిటరింగ్ చేయాలని అన్నారు. ప్రసవ సమయంలో తల్లి మరణాలకు సంబంధించి కేసులు పరిశీలిస్తే రెండవ ఏ.ఎన్.సి. చెక్ అప్ ప్రైవేట్ ఆసుపత్రిలో చేసుకున్నట్లు తేలిందని, దీనికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. గత సంవత్సర కాలంగా ప్రతి ఆశా కార్యకర్త పరిధిలో మొదటి, రెండు ఏ.ఎన్.సి. చెక్ అప్ ప్రైవేట్

- ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి
- ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి ...
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 100 శాతం వైద్య సిబ్బంది అటెండెన్స్ ఆన్ లైన్ ద్వారా నమోదు
- ఎన్.సి.డి. సర్వే నిర్వహణపై వైద్య అధికారులు దృష్టి సారించాలి
- వైద్య,, ఆరోగ్యశాఖపై సమీక్ష లో జిల్లా కలెక్టర్

## దక్షిణ అయోధ్యకు "నూతన" శోభ

(మొదటి పేజీ తరువాయి..)

**మాడ వీధుల విస్తరణకు దిశానిర్దేశం....**

ఆలయ విస్తరణ కోసం భూసేకరణ పూర్తయింది. ఇప్పుడు ఆలయం చుట్టూ ఉన్న మాడ వీధుల విస్తరణ పనులు, ప్రాకార గోడల నిర్మాణాలు తక్షణమే ప్రారంభించాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఆగమశాస్త్ర ప్రమాణాలకు అనుగుణంగా ఆర్కిటెక్ట్ రూపొందించిన డిజైన్లను ఫైనల్ చేసి ఆలయ రూపకల్పనను వేగవంతం చేయాలని సూచించారు. ఆగమశాస్త్రానికి అనుగుణంగా రూపకల్పన.... ఆలయ నిర్మాణంలో ప్రతి అంశం ఆగమశాస్త్రం ప్రకారం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. "భద్రాద్రి ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష ్యం. దీనిలో ఏ దశలోనూ నిరక్ష ్యం ఉండరాదు" అని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

**భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యం....**

భక్తులకు వసతి, రవాణా, పార్కింగ్, నీటి సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పూర్తయిన తర్వాత దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షించేలా ఉండాలని అన్నారు.

**అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ....**

ఆలయ అభివృద్ధి పనులు సమయ పాలన ప్రకారం సాగుతున్నాయో లేదో నిరంతరంగా పర్యవేక్షి ంచాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రతి దశ పనుల పురోగతిపై అధికారులు సమయానుకూల నివేదికలు సమర్పించాలని సూచించారు. భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పనులు పూర్తయిన వెంటనే అక్కడ విశాలమైన యజ్ఞశాల, రామకోట మాడ వీధులు, ఆధునిక కట్టడాలతో కొత్త చరిత్ర సృష్టించనున్నట్లు ఆయన తెలిపారు.

**రాష్ట్రంలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనం లక్ష ్యం...**

రాష్ట్రంలోని ప్రాముఖ్యమైన దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడేలా దేవాదాయ శాఖ పనులు పారదర్శకంగా కొనసాగుతున్నాయని, భద్రాద్రి రామాలయం అభివృద్ధి ద్వారా తెలంగాణలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికి నాంది పలుకుతుందని అన్నారు. ప్రభుత్వం భక్తుల నమ్మకాన్ని కాపాడే విధంగా దేవాదాయ శాఖను పారదర్శకంగా నడిపిస్తోంది. ఆలయాల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుతూ అభివృద్ధిని సమతుల్యంగా కొనసాగిస్తాం" అని మంత్రి స్పష్టం చేశారు.

**ఖమ్మంలో టిటిడి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం**

తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కోసం మూడు అనువైన ప్రాంతాలను జిల్లా కలెక్టర్ టిటిడి అధికారులకు ప్రతిపాదించినట్లు తెలిపారు. సోమవారం టిటిడి అధికారులు ఖమ్మం నగరానికి వచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి ఆలయ స్థలాన్ని ఖరారు చేస్తారని మంత్రి తుమ్మల వెల్లడించారు. ఈ కొత్త ఆలయం నిర్మాణం పూర్తయితే ఖమ్మం జిల్లాలో భక్తి, పర్యాటక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. తిరుమల తత్వం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో భక్తులకు మరింత దగ్గరగా ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుందని తుమ్మల అన్నారు.

## "బిగ్‌బాస్" స్కెచ్‌తోనే "బిఆర్ఎస్" సంక్షోభమా?

(మొదటి పేజీ తరువాయి..)

ఏమంటే..ప్రతీ పార్టీలోనూ విభేదాలు సర్వసాధారణం. కాకపోతే టీకప్పులో తుఫాను అంటారు కదా..,అలా ఆవిధంగా అంతా కలిసి కూర్చుని హాయిగా మాట్లాడుకుని "చాయ్‌బిస్కట్" తో సర్దుకుపోయి ఎప్పటిలాగే పనిచేసుకుపోతారు. మరి ఈరోజున ఇక్కడి భారత రాష్ట్ర సమితిలో కమ్ముకుంటున్న క్యుములోనింబస్ మేఘాలు సునామీని పుట్టించేస్థాయిలో చెలరేగిపోతాయేమో అనేంత పరిస్థితి ఉన్నదని పార్టీవర్గాలనుంచి అందుతున్న సమాచారమే అనుమానాలు కలిగిస్తున్నది. ఇంతకీ చెప్పేదేమంటే ఈ బడబాగ్ని చల్లారేది కాదనే అనుకోవాలి. అందుకు దారితీసిన..తీస్తున్న తెరవెనుక రాజకీయ చర్యలు గమనిస్తే ఆశ్చర్యం కలుగుతుంది.

**బిగ్‌బాస్ రంగంలోకి దిగారా**

ప్రస్తుతం బిఆర్ఎస్ గానే చెలామణిలో ఉన్న ఓ సీనియర్ రాజకీయ దురంధరుడు..,ఆయన ప్రధాన అనుచరగణం కలిసి అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో భవిష్యత్‌కి పునాదులు తవ్వుతున్నట్లు తెలుస్తున్నది. ఇందులో దాపరికమేముంది..,నిజమెంతో తెలియదుగానీ వచ్చే ఎన్నికల నాటికి "ఆంధ్రా కూటమికి" ఈ నియోజకవర్గంలో పురుడుపోసే ప్రయత్నమని, దీనికోసం ఇదే పార్టీలోని ఓ ప్రముఖుణ్ణి ఇప్పటినుంచే సిద్ధం చేస్తున్నారని రహస్య ప్రచారం సాగుతున్నది. హైద్రాబాద్ ఎన్‌టిఆర్ ట్రస్ట్ భవన్ వేదికగా మంత్రాంగం మొదలైనట్లు ధృవపడని వార్తల ద్వారా వెల్లడవుతున్నది. ఈ సంగతి బిఆర్ఎస్ అధిష్ఠానం దాకా చేరిందని, ఇలాటి వాటిని సహించరాదని, కఠినంగా అణచివేయాలని అక్కడి నుంచి ఆదేశం అందినట్లు చెబుతున్నారు. అదే ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమల్లోకి వచ్చిన నేపథ్యంలోనే నియోజకవర్గ బిఆర్ఎస్ లో క్రమశిక్షణ కట్టుతప్పి..,ధిక్కార స్వరాలు షధ్యమ స్థాయిలో వినిపిస్తున్నాయని అనుకోవాలి. దసరా నాడు వినాయకపురంలో పెట్టుకున్న సమావేశ స్థాన మార్పు తదనంతర ప్రధాన పర్యవసానాలు అంతర్గత విభేదాలను వీధినపెట్టిన విషయం తెలిసిందే. దీంతో అసలేం జరుగుతున్నదా అని ఆరాతీస్తే పై సంగతులన్నీ ఒకటొకటిగా వెల్లడవుతున్నాయి. అజ్ఞాతంనుంచి పావులు కదుపుతున్న ఆ "బిగ్‌బాస్" తనంతట తానుగా క్యాడర్‌కి ఫోన్‌చేసి మరీ "వినాయకపురంకి దుమ్మాకొట్టమని" చెప్పారు"ట". ఈయనొక్కరే కాదు...,ఈయనకు చెందిన మరో ముగ్గురు ప్రధాన అనుచరులు సయితం మొబైల్ రాజకీయం చేశారని ప్రచారం. ఎవరైతే ఫోన్ అందుకున్నారో ఆ వ్యక్తులే బిఆర్ఎస్ లీడర్స్ కి విషయాన్ని చేరేశారని అంటున్నారు. దీంతో వాళ్ళు మరీ రెచ్చిపోయారు.

ఇంకేముంది మనస్పర్ధలు తీవ్రరూపందాల్చాయి. ఎంతగా అంటే సరిదిద్దలేనంతగా. సరే ఇదేమీ నేరం కాదు. రాజకీయాల్లో ఎవరి మనుగడ వాళ్ళు చూసుకుంటారు. దాన్ని కాదని అనే అర్హత ఎవరికుంటుంది కనుక. కాకపోతే ఈ తెరవెనుక రాజకీయానికి ప్రాధాన్యత ఎందుకు ఏర్పడిందంటే "ఇంట్లోనే ఉంటూ కొప్పుకి నిప్పు పెడుతున్నారని" ఆరోపణల వల్లనే. చూద్దాం ఏం జరుగుతుందో..చూసేదేముంది లెండీ ఏదైనా జరగవచ్చు.

## నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

ఆసుపత్రులలో జరిగిన కేసులు పరిశీలించి రిపోర్టు అందించాలని, దీనికి గల బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ప్రతి వైద్యాధికారి తన పరిధిలోని ఆశా కార్యకర్తలతో రెగ్యులర్ గా సమావేశాలు పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. గర్భిణీ లకు చికిత్స అందించడంలో నిరక్ష ్యం వహించిన ప్రైవేట్ ఆసుపత్రులపై కూడా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా తమ పరిధిలో ఇంటింటి సర్వే చేస్తూ గర్భిణీ మహిళల వంద శాతం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల దగ్గర ఉన్న వసతులు ప్రైవేటు ఆసుపత్రులలో లేవని, ప్రభుత్వ ఆసుపత్రులలో అధికంగా ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వీలైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సి సెక్షన్ డెలివరీలను నివారించాలని అన్నారు. అధికంగా సి సెక్షన్ జరుగుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల పై నిఘా పెట్టాలని, ప్రతి సెక్షన్ ఆపరేషన్ పై ఆడిట్ రిపోర్ట్ ఉండాలని అన్నారు. జిల్లాలో అనవసరంగా సి సెక్షన్ డెలివరీలను చేసే ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆశా కార్యకర్తలు ప్రతి గర్భిణీ స్త్రీ ను ఫాలో అప్ చేస్తూ ఉచితంగా మన ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలు జరిగేలా చూడాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో వంద శాతం పిల్లలకు టీకాలు వేయించాలని, వైద్య అధికారులు టీకాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి ఆశా కార్యకర్త ఫాలో అప్ చేయాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో ఎన్.సి.డి. సర్వే పూర్తి చేసి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, వైద్య అధికారులు తమ పరిధిలో ఆశా కార్యకర్తలతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలని అన్నారు. ఎన్.సి.డి. సర్వే నిర్వహణలో ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం, ఎం.ఎల్.హెచ్.పి. పాత్ర ఎంత ఉందాలో నిర్దేశించుకోవాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. గత సంవత్సరం కంటే 58 శాతం డెంగ్యూ కేసులు నేడు తగ్గాయని, దీనికి కృషి చేసిన అధికారులను కలెక్టర్ అభినందించారు. పారిశుద్ధ్య సమస్యల వల్ల కేసులు అధికంగా నమోదవుతున్న గ్రామాల జాబితా అందించాలని అన్నారు.టీబీ నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, నిర్దేశించిన లక్ష ్యం మేరకు అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షల ఫలితాలు త్వరగా అందించేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పరీక్షలు జరిగినప్పుడు ప్రజలకు మనపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి.కి లక్ష్యాలు కేటాయించి వైద్య పరీక్షల శాంపిల్స్ సేకరించాలని అన్నారు. డయాగ్నోస్టిక్ హబ్ నిర్వహణకు అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని, ప్రతి రోజూ పూర్తి సామర్థ్యంతో టీహబ్ పని చేయాలని అన్నారు.పి.హెచ్.సి. పరిధిలో సికిల్ సెల్ అనీమియా క్యారియర్స్ కు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, వివిధ ప్రోగ్రాం అధికారులు, వైద్య అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ధన్-ధాన్య కృషియోజన పథకం ప్రారంభించనున్న ప్రధాని మోడీ

- పథకానికి జనగామ జిల్లా ఎంపిక
- జిల్లాస్థాయి అధికారులతో సమీక్షించిన కలెక్టర్




ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా రూపొందించిన ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషియోజన పథకాన్ని నేడు (శనివారం) ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించనున్నారని, ఈ పథకానికి జనగామ జిల్లా ఎంపికయ్యిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు.ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకాన్ని నేడు ప్రధాన మంత్రి ప్రారంభించనున్న సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్ల గురించి శుక్రవారం కలెక్టరేట్‌లోని వీసీహాల్ నుండి వ్యవసాయ, గ్రామీణఅభివృద్ధి, మత్స్య, కో-ఆపరేటివ్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ గూగుల్ మీటింగ్ నిర్వహించి పలు ఆదేశాలను జారిచేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదలు, యువత, రైతులు, మహిళల జీవితాలను మెరుగుపరచడం లక్ష్యంగా పీఎండీడీకెవై పథకం దోహదపడుతుందన్నారు.వ్యవసాయం మాత్రమే కాకుండా మత్స్యసంపద, పశుసంవర్ధకం తదితర రంగాలపై ప్రత్యేకదృష్టి పెట్టి స్కేల్, టెక్నాలజీ, సంస్థాగత బలాన్నిపెంచి తద్వారా అన్నిరంగాల్లో సమగ్రాభివృద్ధి కోసం ఈపథకం కింద జిల్లా ఎంపిక జరిగిందన్నారు.దీనిద్వారా వ్యవసాయం, అనుబంధ రంగాలలో స్థానిక జీవనోపాధి కల్పించి స్థిరమైన గ్రామీణ జీవనోపాధిని సృష్టించడం జరుగుతుందని, వచ్చే ఆరుసంవత్సరాల వరకు అమలయ్యే ఈపథకంలో భాగంగా జిల్లాలో వివిధ శాఖల ద్వారా చేపట్టే వివిధరకాల కార్యకలా పాలకు సంబంధించిన యాక్షన్ ప్లాన్‌ను రూపొందిస్తున్న మన్నారు. రేపు జరిగే పీఎండీడీకెవై ప్రారంభో త్సవ కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారంగా ప్రజాప్రతి నిధులకు సమాచారం అందించాలని, అదేవిధంగా జిల్లాలోని అందరురైతులు, స్వయం సహాయక సభ్యులు, వ్యవసాయ అనుబంధ అసోసియేషన్ ప్రతినిధులు అందరూ పీఎండీడీకెవై ప్రారంభ ప్రసార కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ వీసీలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, డీఆర్డీవో వసంత, జిల్లా కో ఆపరేటివ్ అధికారి, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి, ఏడీఏలు, ఎంఈఓ, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీకేంద్రాల పనితీరు మెరుగుపర్చాలి

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, అక్టోబరు 10 ప్రభాతవార్త :

జిల్లాలోని అంగన్వాడీకేంద్రాల పనితీరును మెరుగుపరిచి గర్భిణీలు, పిల్లల హాజరుశాతం పెరిగేందుకు, సిబ్బంది పనితీరు మెరుగుపరిచేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశపుహాల్లో అంగన్వాడీకేంద్రాల నిర్వహణ, పనితీరుపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ అంగన్వాడీకేంద్రాల కార్యకలాపాల ప్రగతిని శాఖఅధికారులు, సిబ్బందితో సమీక్షిస్తూ ఆరోగ్యవంతమైన సమాజం కొరకు పునాదిలోనే పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకుంటున్నందున వందశాతం ఫలితాలు ఉండాలన్నారు.హాజరుశాతం పెరగాలని, తగ్గకూడదన్నారు. తగ్గితే అందుకుగల కారణాలు విశ్లేషించి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారులకు సామ్, మామ్‌లను నమోదు చేసి ఆరోగ్యాలకు అనుగుణంగా వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేస్తున్న కందిపప్పు, గుడ్లు, బియ్యం నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలన్నారు. క్లస్టర్‌వారీగా సమావేశాలు ఏర్పాటుచేసి అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ తీరు మెరుగుపరిచేందుకు అవగాహన పరచాలన్నారు.

## సారపాకలో రెండు ఆర్టీసీ బస్సులు ఢీ ప్రయాణికులకు స్వల్ప గాయాలు

## భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలింపు




*సారపాక ప్రభాతవార్త :*

శుక్రవారం బూర్గంపాడు మండలం సారపాక మూల మలుపు వద్ద రెండు ఆర్టీసీ బస్సులు ఎదురెదురుగా ఢీ కొన్నాయ్.భద్రాచలం డిపో, కొత్తగూడెం డిపో లకు చెందిన రెండు బస్సులు ఢీకొనగా ఇరు బస్సుల్లోని ప్రయాణికులకు గాయాలయ్యాయి.గాయాలు పాలైన క్షతగాత్రులను 108 లో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేస్తున్నారు. ఘటన అంశంపై భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డా.రామకృష్ణ మాట్లాడుతూ... ఈ ఘటన వలన 31 మందికి స్వల్ప గాయాలు అయ్యాయని, వీరికి అత్యవసర చికిత్స అందిస్తున్నామని, ఇందులో ఇరువురిని అబ్జర్వేషన్ లో పెట్టామని, ప్రస్తుతం అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడ గానే ఉందని తెలియజేశారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

*కామేపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త*

:కామేపల్లి మండలం ముచ్చర్ల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ముచ్చర్ల టౌన్ ఫీడర్,సాతానిగూడెం ఫీడర్,బి.ఎన్ బంజర ఫీడర్,మద్దులపల్లి ఫీడర్ లకు, ముచ్చర్ల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల కు,వ్యవసాయ మోటార్లకు,ఇండ్లకు శనివా రం విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నట్లు కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీని వాసులు శుక్రవారం తెలిపారు.ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు 33 కేవీ సబ్ స్టేషన్ ముచ్చర్ల లైన్ లో రిపేరు పనులు నిర్వహిస్తున్నందున కరెంట్ సరఫరాను నిలుపుదల చేస్తున్నట్లు తెలి పారు.ఈ విషయాన్ని విద్యుత్ వినియోగ దారులు, రైతులు, ప్రజలు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

## ఇసుక రైజింగ్ కాంట్రాక్టర్ గంట్ల రమేష్ పై కేసు నమోదు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 10:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో చినరావి గూడెం ఇసుక సొసైటీ రైజింగ్ కాంట్రాక్టర్ గంట్ల రమేష్ పై ఓ వ్యక్తిని దాడి చేసి గాయపరిచిన ఘటనలో కేసు నమోదు చేసినట్లు మణుగూరు సిఐ పాటి నాగబాబు తెలిపారు. కేసుకు సంబంధించి సిఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ..మండల పరిధిలోని కమలాపురం గ్రామానికి చెందిన మునిగల నాగేశ్వరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయింది. చినరావి గూడెం ఇసుక క్వారీ నుంచి రవాణా చేస్తున్న లారీల మూలంగా ప్రాణాపాయ పరిస్థితులు నెలకొన్నాయని వేగం నియంత్రించాలని కోరిన నేపథ్యంలో రైజింగ్ కాంట్రాక్టర్ గంట్ల రమేష్ స్టేషన్ ఆవరణలో సీఐ ఎస్ఐల సమక్షంలో తన పై భౌతిక దాడి చేసి గాయపరిచినట్లు నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు అయినట్లు సిఐ తెలిపారు

## గతాన్ని మనస్సులో ఉంచుకొని వ్యక్తిపై దాడి

## మద్యం మత్తులో ఆకతాయిలను వీరంగం

## బీరు సీసాతో వ్యక్తిపై దాడి...

## కేసు నమోదు చేసిన సీఐ ప్రతాప్

*రుద్రంపూర్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:*



మద్యం మత్తులో ఉన్న ఆకతాయిలను మందలించినందుకు గతాన్ని మనస్సులో ఉంచుని వ్యక్తిపై దాడి చేసి గాయపరిచిన ఘటన శుక్రవారం కొత్తగూడెం టూటౌన్ పరిధిలోని సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ ఏరియా పరిధిలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. రుద్రంపూర్లోని క్లబ్ ఏరియా కు చెందిన బొమ్మకంటి మధుకర్ గతంలో తమ ఏరియా సెంటర్లో మద్యం సేవిస్తున్న యువకుల వద్దకు వెళ్లి మీరు ఎందుకు తాగుతున్నారని మందలించారు. ఆ విషయాన్ని మనస్సులో ఉంచుకుని అదే ప్రాంతానికి చెందిన రుద్రా (షాను) అనే వ్యక్తి బీరు సీసాతో మధుకర్ పై దాడికి పాల్పడ్డాడు. ఇంటి వద్ద ఉండగా వచ్చి కావాలనే గొడవ పెట్టుకుని అప్పటికే తాను అక్కడ చెట్లలో ఉంచిన బీరు సీసాను తీసుకుని మధుకర్ పై దాడికి పాల్పడ్డాడని ఆ దాడిలో తలకు, చేతులకు గాయాలయ్యాయని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రతాప్ తెలిపారు.

## సామ్రాజ్యమ్మకు దయానంద్ నివాళులు



*తల్లాడ, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామానికి చెందిన గుర్రాల సామ్రాజ్యమ్మ మృతిచెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ఆమె భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాపా సుధాకర్, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*తల్లాడ, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

తల్లాడ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల దృష్ట్యా నేడు (శనివారం) ఉదయం గం. 9.00 గంటల నుండి మధ్యాహ్నం గం. 11.00ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఇ రాయల ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలకు, పరిశ్రమలకు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## హత్యకు గురైన వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ



*కామేపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన గట్ల వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ శుక్రవారం పరామర్శిం చారు.ఇటీవల వెంకటేశ్వర్లు ఖమ్మంలో హత్యకు గురికావడంతో వారి కుటుంబా న్ని పరామర్శించారు.సంఘటన వివరా లను అడిగి తెలుసుకున్నారు.వారి కు టుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు, సామా మోహన్ రెడ్డి, మండల నాయకులు వడియాల కృష్ణా రెడ్డి,కాట్రాల రాంబాబు, మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, మాజీ సర్పంచ్ గుంపెన పల్లి అనంత రాములు, ఎన్.సూర్య,ఆ దూరి ప్రసాద్, కృష్ణయ్య, నాగుల్ మీరా, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూరు గాదెపాడు ఆర్టీసీ బస్ సర్వీసులను తక్షణమే కొనసాగించాలి

*కామేపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:*



ఊట్కూరు గాదె పాడు ఆర్టీసీ బస్ సర్వీసులను ఖమ్మం డిపో అధికారులు కొనసాగించాలని ఊటుకూరు గ్రామానికి చెందిన యువజ న ప్రతినిధి ఎం ఎస్ ఎస్ శుక్రవారం డిమాండ్ చేశారు.గత రెండు నెలలుగా ఆర్టీసీ బస్ సర్వీసులు నిలిచిపోవడంతో ప్రయాణికులు, రైతు లు, విద్యార్థులు,వ్యా పారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత బస్సు సదుపా యాన్ని దీంతో మహిళలు వినియోగించు కోలేకపోతున్నారని తెలిపారు.ఈ విషయా న్ని ఖమ్మం ఆర్టీసీ డిపో డిఎం పరిశీలిం చి తక్షణమే నిలిపివేసిన ఊట్కూరు గా దెపాడు బస్ సర్వీసులను కొనసాగించి అవస్థలను తొలగించాలని ఎం ఎస్ ఎస్ కోరారు.ఈ మేరకు డిఎం ను కలిసి లిఖిత పూర్వకంగా విన్నవించారు.బస్ సర్వీసు లు కొనసాగించని ఎడల ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## నేరాలు-దారుణాలు

## గుండెపోటుతో యువ రైతు మృతి

*ఇల్లందు టౌన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*



మండలంలోని చల్ల సముద్రం గ్రామపంచాయతీ రేపల్లెవాడ గ్రామానికి చెందిన యువ రైతు వాంకుడోత్ రవి (38) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. శుక్రవారం ఉదయం తన వరి పొలంలో మందు చల్లుతుండగా అకస్మాత్తుగా కుప్పకూలిపోయారు. స్థానికులు వెంటనే గమనించి ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ ను పట్టుకున్న ఎస్సై

*బోనకల్, ప్రభాతవార్త :*



ఆంధ్రా నుంచి తెలంగాణకు ఎలాంటి పర్మిషన్ లేకుండా ఇసుకను తరలిస్తున్న భరత్ బెంజ్ లారీ టిప్పర్ బేరింగ్ నంబర్ గిల09 గిని 3000 చొప్పకట్లపాలెం వాటర్‌ట్యాంక్ సమీపంలోని బోనకల్ పోలీసులు పట్టుకొని పంచనామా చేసి నలుగురిపై కేసు నమోదు చేశారు టిప్పర్ డ్రైవర్ అయిన కాట్రాల. ఉపేందర్, గోపి శ్రీ పాండురేగ్గపల్లి టిప్పర్ యజమాని అయిన ముక్కవరపు. శిఖామణి మరియు బుంగా రాంబాబు శ్రీ ఆళ్లపాడు లపై క్రైమ్ 212/25 సెక్షన్ 318(4) తీవిళీ చీటింగ్ కేసు నమోదు చేసినట్లు .ఎవరైన ఇసుక అక్రమం రవాణ చేస్తే చట్ట ప్రకారం కఠినమైనా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు

## ఇంటి పునాదిలో పడి బాలుడు మృతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని నడికుడి గ్రామానికి చెందిన సృష్టి సురేష్, అమ్మాజీల కుమారుడు తుష్టి అక్షయ్‌కుమార్ (18 నెలలు) అనే బాలుడు ప్రమాదవశాత్తు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం తీసిన పునాది గుంటలో పడి శుక్రవారం మృతిచెందాడు. బాలుడు ఆచూకీ కోసం కుటుంబసభ్యులు ఇంటి పరిసర ప్రాంతాలు వెతుకుతుండగా ఇంటి పునాది గొయ్యిలో అక్షయ్‌కుమార్ పడి ఉండడాన్ని గమనించారు. వెంటనే పైకి తీసి సమీపంలో ఉన్న నర్సాపురం పీహెచ్‌సీకు తరలించారు. అక్కడ వైద్యపరీక్షలు నిర్వహించిన వైద్యుడు అక్షయ్‌కుమార్ మృతిచెందినట్లు కుటుంబసభ్యులకు తెలిపారు. దీంతో నడికుడి గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. జరిగిన సంఘటనపై మృతిచెందిన బాలుడు తండ్రి సురేష్ ఫిర్యాదు మేరకు ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదం వ్యక్తికి గాయాలు

*భద్రాచలం(క్రైం),ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని నిఖిత ఆసుపత్రి ఎదురుగా శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాలలోకి వెళితే .. తాతగుడి సెంటర్‌కు చెందిన మడిపల్లి సాయిబాబు టీవీఎస్ ద్విచక్రవాహనంపై ఆగి ఉండగా వేగంగా వస్తున్న ఆటో ఢీ కొట్టింది. ఘటనను గమనించిన స్థానికులు ఆటోను పట్టుకునేందుకు ప్రయత్నించగా అక్కడి నుంచి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు. తలకు తీవ్రమైన గాయం అవ్వడంతో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఘటనపై పట్టణ ఎస్సై సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సైబర్‌క్రైమ్ ద్వారా నగదు మాయం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని పెద్దనల్లబెల్లి గ్రామానికి చెందిన మట్టా శేఖర్‌బాబు అనే వ్యక్తికి చెందిన బ్యాంకు ఖాతా నుంచి సైబర్ క్రైం దొంగలు రూ.22,400ల నగదును దోచుకున్నారు. భద్రాచలం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో మట్టా శేఖర్‌కు ఖాతా ఉంది. అట్టి ఖాతా నుంచి ఈ నెల 8వ తేదీన 22,400లు నగదు ట్రాన్సర్ అయ్యినట్లు బాధ్యుడు ఫోన్‌కు మెసేజ్ వచ్చింది. దీంతో ఖంగు తిన్న శేఖర్‌బాబు బ్యాంకును ఆశ్రయించాడు. అలాగే సైబర్ క్రైం టోల్‌ఫ్రీ నెంబర్‌కు కూడా సమాచారం అందించాడు.

## రేషన్‌షాపుల వద్ద ధరల పట్టికను ఉంచాలి



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలో ఉన్న ప్రతీ ఎఫ్‌పీ (రేషన్) షాపుల వద్ద ధరల పట్టికను తప్పనిసరిగా అమర్చాలని దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ డీలర్లకు తెలిపారు. మండల పరిధిలోని లక్ష్మీనగర్ గ్రామంలో ఎఫ్‌పీ షాపు నెంబర్ 6ను శుక్రవారం ఆయన సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్‌తో మాట్లాడుతూ ... ధరల జాబితా షాపు బోర్డు, త్రాగునీరు, సీనియర్ సిటిజెన్‌లకు కూర్చునే ఏర్పాట్లు, సమయ నిర్వహణ, దుకాణం యొక్క శుభ్రత నిర్వహించాలని, ప్రజలకు సౌకర్యాలను కల్పించాలని ఆయన సూచించారు. నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు.




## బీసీల హక్కులను కాల రాస్తే సహించేది లేదు

**-బీసీ రిజర్వేషన్ పై స్టే ఎత్తివేయాలి**

**-బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు**



**దుమ్ముగూడెం,ప్రభాతవార్త :**

దేశంలో, రాష్ట్రంలో 50 పైగా ఉన్న బీసీ కులాల హక్కులను కాల రాస్తే సహించేది లేదని దుమ్ముగూడెం మండల బీసీ ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు వేముల వెంకటేశ్వరరావు, పూదోట సూరిబాబులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ బీసీ ఐక్య కార్య చరణ దుమ్ముగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. భద్రాచలం –చర్ల ప్రధాన రహదారి కేశంపట్నం వద్ద జరిగిన ధర్నా, నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే 42 శాతం రిజర్వేషన్ అమలుచేసి స్థానిక ఎన్నికలు నిర్వహించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బీసీల అభ్యున్నతి పట్టడం లేదన్నారు. స్వాతంత్రం వచ్చిన దగ్గర నుండి వివక్షకు గురి అవుతున్నది బీసీలు మాత్రమేనని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కులాలను సామాజికంగా, రాజకీయంగా ఎదగకుండా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కులాల ప్రాతిపదికన బీసీల లెక్కలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ప్రధాన రహదారిపై బైఠాయింపు సందర్భంగా బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, న్యాయపరమైన చర్యలు చేపట్టి స్టేను ఎత్తివేయించాలని డిమాండ్ చేశారు. “బీసీల హక్కులను కాలరాస్తే ఊరుకోం,“ “జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి“ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆ సమయంలో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ కావడంతో, విషయం తెలుసుకున్న సీఐ వెంకటప్పయ్య బీసీ సంఘాల నాయకులతో మాట్లాడి సమ్మె విరమింప చేశారు. దీంతో వాహన రాకపోకలు యధావిధిగా సాగాయి. ఈ కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ బీసీ సంఘాల నాయకులు ఎంబడి అర్జునరావు, ఉప్పు అశోక్, తంతరపల్లి వెంకటేశ్వరరావు, ఉప్పు ప్రసాద్ , డి.లక్ష్మణ్, పసుపులేటి అబ్బాయి, బొందిల కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూ, టై, బెల్ట్ వితరణ

**భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :**



నన్నపనేని మోహన్ మరియు బిగ్ హెల్ప్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాచలం నన్నపనేని మోహన్ హై స్కూల్‌లోని సుమారు 250 మంది విద్యార్థినీ, విద్యార్థులకు షూ, టై, బెల్ట్ మరియు బ్యాడ్జ్‌లను శుక్రవారం పంపిణీ చేశారు.ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హాజరై విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువులో రాణించి భవిష్యత్తులో సమాజానికి సేవ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ కన్వీనర్ శ్రీనివాసరాజు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని సబ్‌కలెక్టర్‌కు వినతి

**భద్రాచలం అర్బన్,ప్రభాతవార్త :**



దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు మరియు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు కలిసి భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు టీఏపీఆర్‌పీఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ మరియు భద్రాచలం డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో బ్యానరు ప్రదర్శిస్తూ కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల నాగేశ్వరరావు, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో నిరసన తెలియజే శారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాలను భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టకు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల నాగేశ్వరరావు, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ .. దేశవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో, మరియు డివిజన్ కేంద్రాలలోనిరసనలు చేసి మెమొరాండాలు పంపించవలసినదిగా తెలంగాణఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పిలుపుమేరకు కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ సమావేశంలో టెలికాం జిల్లా నాయకులు విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, పోస్టల్ డిపార్ట్మెంట్ నాయకులు నిర్మలానందం నాయుడు, రామారావు, ఐటీసీ నాయకులు అజయ్ , ఆర్టీసీ నుండి మురళీకృష్ణ, పి.కోటేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లనాయకులు సుబ్బయ్య చౌదరి, పంపన సత్యనారాయణ, ఎస్.రాజబాబు, జి.మురళీకృష్ణ, నాళం సత్యనారాయణ, ఏఎస్ఐ బి. నరసింహారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ నిరసన రాస్తారోకో

**భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :**

బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ సెంటర్‌లో నిరసన రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు బొలిశెట్టి రంగారావు మాట్లాడుతూ.. కోర్టులో స్టే వచ్చిన సందర్భంగా బీసీ ప్రజలంతా 33 కులాల సంబంధించిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ సరియైన రాజ్యాంగంలో 9వ షెడ్యూల్‌లో పెట్టాల్సిన రిజర్వేషన్లు జీవో నెంబర్9ని తీసి ఎన్నికలకు వెళ్లాలని అనుకున్నప్పుడే ఇది కోర్టు కొట్టేస్తుందని తెలిసి కూడా సరైన ఆలోచన చేయకుండా బీసీ నాయకులు జస్టిస్ ఈశ్వరయ్య, మాజీ ఐఏఎస్ చిరంజీవి, ఈ విధంగా వెళ్తే హైకోర్టులోనే ఇది కొట్టేయబడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు తెలియజేశారు. బీహార్ తరహాలో కులగణలను చేసి చివరి నెంబర్ నైన్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళినప్పుడే బీసీ సమాజానికి అర్థమైందని ఇది కావాలనే ప్రభుత్వం ద్వంద విధానాలతో ముందుకు వెళుతుందని స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీలు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా ముందుకు వెళ్తారని, బీసీ సమాజాన్ని మోసం చేయటానికి మరోసారి ప్రభుత్వం ఈ వైఖరి అవలంబిస్తుందని తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో పెట్టినట్లయితే వెనుకబడిన వర్గాలకు రాజకీయ ఆర్థిక విద్య ఉపాధి రంగాల్లో స్థానం ఉంటుందని, వారికి సరైన అవకాశాలు వస్తాయని తెలిసి కూడా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేని జీవో తీసుకొచ్చారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బండారు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు అనుగోజు నరసింహ చారి, కోశాధికారి కోపనాతి శాంతారావు, యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు మేకల మల్లు బాబు యాదవ్, టిఆర్ఎస్ బిసి నాయకులు ఆకుల సునీల్,పద్మశాలి సంఘం అధ్యక్షులు గంగాధర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాగం నిర్మలనందం, నాయి బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు మార్కాపురం వెంకన్న,ఏకుల రామచంద్రరావు, అనుగోజు నాగభూషణం, బండారు వెంకట రమణయ్య, భక్తుల నరసింహయ్య, రామ్మూర్తి, మాగాపు రాజు భాయ్, మల్లాడ చక్రి, నల్లపు మల్లికార్జునరావు, పూజారి ప్రవీణ్, వేముల సీతారాం, మల్లాడి శ్రీధర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖ ఏడీఈ దాతృత్వం

**-పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం**



**చర్ల, ప్రభాతవార్త :** విద్యుత్ శాఖ ఏడీఈ ప్రభాకర్‌రావు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. చర్ల మండలంలోని పేద కుటుంబానికి చెందిన గోరింట్ల ధన్యశ్రీ ఎంబీబీఎస్ ఫైనల్ ఇయర్ చదువుతుంది. ఈ విషయం తెలుసుకున్న ఏఈడీ ప్రభాకర్‌రావు తన వంతు సహాయంగా రూ.10వేల ఆర్థిక సహాయాన్ని చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని తండ్రి గోరంట్ల వెంకటేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రభాకర్ రావు మాట్లాడుతూ లక్ష్యం అనేది ఉంటే అది ఎప్పటికైనా ఎంత కష్టమైనా సాధించవచ్చు అని ధన్య శ్రీ చూసి నేర్చుకోవచ్చని చెప్పారు.తమ కుమార్తె కోసం ఎన్నో వ్యయ ప్రయాసలను ఎదుర్కొన్న అతని తల్లిదండ్రులను ప్రభాకర్ రావు అభినందించారు.

## బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ పార్టీ అసలు గుట్టు బయటపడింది

**- ఆకోజు సునీల్ కుమార్**



**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :**

బీసీ రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి మళ్లీ బహిర్గతమైందని టిఆర్ఎస్ పార్టీ భద్రాచలం మండల కన్వీనర్ అకోజు సునీల్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లుపై సరైన చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేయకుండా, రెండేళ్లుగా బీసీలను మోసం చేస్తూ నాటకాలు ఆడిందని,తమ అనుకూల వ్యక్తుల ద్వారా కోర్టులో కేసులు వేయించి, కావాలనే హైకోర్టులో విచారణను వాయిదా వేయించి.. కోర్టు నుండి స్టే తెచ్చుకుంది అనేది స్పష్టమైందని ఆరోపించారు.ఇది కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాల పట్ల ఎలాంటి నిజమైన నిబద్ధత లేకుండా కేవలం రాజకీయ లాభాల కోసమే వ్యవహరిస్తోందన్నది మరోసారి రుజువైందని,కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట బీసీ సామాజిక వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా బీసీలకు నిజమైన న్యాయం చేయడంలో విఫలమైందని, ఈరోజు హైకోర్టు తీర్పుతో వారి అసలు ఉద్దేశం బట్టబయలైంద తెలిపారు.అసెంబ్లీలో బారాస శాసనసభ్యులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లుకు మద్దతు తెలిపారని, ప్రభుత్వం ఒకసారి రాజ్యాంగబద్ధంగా అని మరొకసారి పార్టీ పరంగా అని మరొకసారి జీవో ద్వారా అని రకరకాలుగా మంత్రులు మాట్లాడుతున్నారని అన్నారు.బీసీల హక్కులు, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం బి ఆర్ ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అగ్రగామిగా నిలుస్తుందని, ఈ అంశంలో బీసీ వర్గాల న్యాయమైన హక్కులను కాపాడేందుకు పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని తెలియజేశారు.

## ఫీజుల పేరుతో విద్యార్థులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేయొద్దు

**- పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు వి.విజయ్**



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ కోర్సుల మొదటి సెమిస్టర్ విద్యార్థులకు భారీగా పెంచిన వివిధ రకాల ఫీజులను తగ్గించాలని ఈరోజు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని రామచంద్రా డిగ్రీ కాలేజీ వద్ద నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు వి. విజయ్ మాట్లాడుతూ... కాకతీయ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ కోర్సుల ఫీజులను అమాంతం పెంచడం హేయమైన చర్య, పేద విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్ర, అంతంతమాత్రంగానే సాగుతున్న డిగ్రీ కోర్సులను ఎత్తివేసేందుకు ప్రభుత్వం చేస్తున్న కుట్ర అని వారు అన్నారు. గత కాలం ఫీజులతో చూస్తే ప్రస్తుతం యూనివర్సిటీ పెంచిన ఫీజులకు భూమికి, ఆకాశానికి ఉన్నంత దూరం ఉందని దీని ద్వారా పేద విద్యార్థులకు ముఖ్యంగా ఆదివాసీ విద్యార్థులకు ఆర్థిక భారం అధికమవుతుంది. ప్రభుత్వాలు యూనివర్సిటీలకు ఇవ్వాల్సిన నిధులను తగ్గిస్తూ ప్రభుత్వ యూనివర్సిటీలను సమస్యలకు నిలయంగా మార్చడం మూలాన ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని విద్యార్థులపై ఫీజుల రూపేనా మోపిన భారాన్ని తక్షణమే దించాలని, పెంచిన ఫీజులను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో ఆందోళనలను చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరుణ్.నరేందర్. లోకేష్. చంటి. లోహిత. నందిని. దీక్షి త. సుబ్బలక్ష్మి. సంతోష్ తదితరులు

## రాష్ట్ర స్థాయి క్రీడా సమ్మేళనంలో ప్రతిభ కనపర్చాలి

**- ఘనంగా అటవీ క్రీడా సమ్మేళనం ప్రారంభం..**

**- చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ భీమ నాయక్**



**కొత్తగూడెం, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రకాశం స్టేడియంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో "అటవీ క్రీడా సమ్మేళనం - 2025" ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి సర్కిల్, వరంగల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ భీమ నాయక్ హాజరై క్రీడా సమ్మేళనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ అధికారి, మహబూబాబాద్ జిల్లా అటవీ అధికారి, ఖమ్మం జిల్లా అటవీ అధికారి, వరంగల్ , హనుమకొండ జిల్లా అటవీ అధికారులు పాల్గొన్నారు. అందరు అధికారులు క్రీడా ప్రమాణ స్వీకారంలో పాల్గొని క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు. క్రీడా సమ్మేళన ఆరంభంలో ముఖ్య అతిథి డాక్టర్ డి. భీమ నాయక్, ఇతర జిల్లా అటవీ అధికారులు కలిసి ఓపెనింగ్ మ్యాచ్ ఆడుతూ క్రీడా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. భద్రాద్రి సర్కిల్ పరిధిలోని వివిధ విభాగాల నుండి పాల్గొన్న అటవీ అధికారులు మరియు సిబ్బంది వివిధ క్రీడా విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ క్రీడల ద్వారా ఎంపికైన ప్రతిభావంతులు రాష్ట్ర స్థాయి క్రీడా సమ్మేళనం లో పాల్గొననున్నారు, ఇది 2025 అక్టోబర్ 17 నుండి 18 వరకు దుల్లపల్లి, హైదరాబాదులో జరగనుంది. తదుపరి దశలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జాతీయ స్థాయి క్రీడా సమ్మేళనం లో పాల్గొననున్నారు, ఇది డెహ్రాడూన్‌లో నిర్వహించబడనుంది. అటవీ శాఖ సిబ్బందిలో శారీరక దృఢత్వం, క్రీడాస్ఫూర్తి, స్నేహభావం మరియు జట్టు సహకారాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం అని చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ భీమ నాయక్ పేర్కొన్నారు.

## సింగరేణిలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

**- నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు అవగాహనా...**



**కొత్తగూడెం సింగరేణి ,అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

సింగరేణి ప్రధాన ఆసుపత్రి లోని నర్సింగ్ కళాశాలలో శుక్రవారం నాడు చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజకుమార్ ఆదేశాల మేరకు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నర్సింగ్ స్టూడెంట్స్ కు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెయిన్ ఆసుపత్రి సైకియాట్రిస్ట్ డాక్టర్ విశ్వమేధి హాజరై నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు మానసిక రుగ్మతలు, వాటి కారణాలు, లక్షణాలు, నివారణా మార్గాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో ఆరోగ్య అధికారిణి డాక్టర్ లలిత, స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ రేణుక, ఫ్యాకల్టీ లలిత లక్ష్మి, రెహానా, నాగహేమ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో యస్.సి.లకు 15% రిజర్వేషన్ కల్పించాలి



**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

ఏజన్సీ ప్రాంతంలో ఆర్టికల్ 14,15(4),16(4), సమాన అవకాశ న్యాయం సూత్రంగా లోకల్ ఎన్నికలలో యస్.సి.లకు 15 రిజర్వేషన్ కల్పించాలి. హైకోర్టు లాయర్ గడ్డం రాము, మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ కు వినతిపత్రం అందజేశారు. జి.ఓ.నెం:03 తీసివేసిన, 50 యస్.టి.లకు రిజర్వేషన్ మేము వ్యతిరేకం కాదు అని హైకోర్టు లాయర్ గడ్డం రాము అన్నారు.మిగిలిన 50 ఓపెన్ రిజర్వేషన్ లలోనే యస్.సి.లకు 15 రిజర్వేషన్ కల్పించి, లోకల్ ఎన్నికలలో మాకు అవకాశాలు కల్పించే విధంగా కృషిచేయాలని కలెక్టర్ ను కోరినారు.ఓపెన్ కేటగిరిలో ఓ.సి.లతో సమానంగా లోకల్ ఎన్నికలలో పోటీ చేసే స్థాయిలో యస్.సి.లు లేరని,ఓపెన్ లో ఓ.సి. వాళ్లే పోటీ చేసే అవకాశం ఉంటుందని, దీని వలన యస్.సి.లకు అన్యాయం జరుగుతుందని, కాబట్టి యస్.సి.లకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వానికి సిపారుస్సు చేయాలని కలెక్టర్ ను కోరినారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 10(ప్రభాతవార్త):**



అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం కరెంట్ సబ్ స్టేషన్ నుండి విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని.టీజీఎస్పీడీసీఎల్ శాఖ ఏఈ సాయి తరుణ్ తెలియజేశారు. కరెంట్ సబ్స్టేషన్ 33/11 కెవి మరమ్మతులు,33 కెవి లైన్ సంరక్షణ నిర్వహణ పనులు కారణంగా మండలంలోని అన్నపురెడ్డిపల్లి, తొట్టిపంపు, ఒడ్డుగూడెం, వెంకటాపురం, బుచ్చన్నగూడెం, మర్రిగూడెం, పెంట్లం, నామవరం, కంపగూడెం, భాస్కరపురం, రాజాపురం గ్రామాలకు ఉదయం సమయం 10 గంటల నుండి మధ్యాహ్నం సమయం 02 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. విద్యుత్తు వినియోగదారులు రైతులు సహకరించాలని కోరారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## బార్ ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

**- కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ**

**కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**




అనవసర ఆలోచనలకు దూరంగా ఉంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని తద్వారా పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ హైస్కూల్, చుంచుపల్లిలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అంతే ముఖ్యమని అన్నారు. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలి, ఒత్తిడి, ఆందోళనల కారణంగా చాలా మంది మానసికంగా ఇబ్బంది పడుతున్నారని, డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. పనివత్తిడి, నిద్రలేమి, ఆరోగ్య అలవాట్లు మార్పులు, విచారణ, మానసిక స్థితి మార్పులతో మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని సుజాత నగర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి .రమేష్ అన్నారు. చిన్నచిన్న సమస్యలకు భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని తెలిపారు. మానసిక ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెందు రాజమల్లు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ పురుషోత్తం రావు, సాహితీ పాల్గొన్నారు.



## పివికె లో అన్నదానం..

**రుద్రంపూర్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియా పివికె ఫైవ్ షాఫ్ట్ లో దేవి నవరాత్రులు ముగిసిన సందర్భంగా శుక్రవారం ఘనంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ హ్యుమాయన్, ఐ ఎన్ టీ యూ సి ఫిట్ సెక్రెటరీ చిలకరాజయ్య, ఏఐటీయూసీ అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ సాయి పవన్, నాగేశ్వరావు, దేవిసింగ్, హీరోలాల్, రాంబాబు, సకినాల సమ్మయ్య, లెనిన్ సాంబమూర్తి కుమార్ రావు విష్ణు శంకర్ ధర్మ మహేష్ గంగారావు రాయలింగు భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్, బీజేపీ కుటిల యత్నాల వలనే బీసీ రిజర్వేషన్కు కంటగింపైంది

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



**పాల్వంచ రూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ చేసిన కుట్రలు కుతంత్రాల వలనే బీసీ ల రిజర్వేషన్ తాత్కాలికంగా నిలిపివయబడిందని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో ఆమోదించి రాష్ట్ర గవర్నర్ ఆమోదానికి పంపిందని కానీ కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం దానిని పెండింగ్ లో పెట్టడం వలనే స్థానిక సంస్థల ఎన్నికలకు కోర్టు స్టే విధించిందన్నారు. బీసీ ల రిజర్వేషన్ ల కోసం ముఖ్యమంత్రి భగీరథ ప్రయత్నాలు చేశారన్నారు. కేంద్రం, గవర్నర్, ప్రతిపక్షాలు కలసి రాకున్నా ప్రభుత్వం ఒంటరిగా పోరాడిందన్నారు. ఎవరు ఎన్ని కుటిలయత్నాలు చేసిన బీసీలకు 42 రిజర్వేషన్ కల్పించే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కొత్వాల అన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి, కాంగ్రెస్ నాయకులు చింతా నాగరాజు, వై వెంకటేశ్వర్లు, కొండం పుల్లయ్య, బాదర్ల బాబూజీ, సమ్మెట అప్పారావు, బానోతు బాలాజీ నాయక్, కామాచారి, తవడోజు బ్రహ్మచారి, నునావత్ దేవా తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్తార్ పాషకు విప్లవ జోహార్లు...

**- ఎస్కే ఉమర్**




**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 10(ప్రభాతవార్త):**

సిపిఐ(ఎంఎల్ న్యూడెమోక్రసీ)పార్టీ నాయకుడు ముఖ్తార్ పాషకు అన్నపురెడ్డిపల్లి మండల కమిటీ నాయకులు విప్లవ జోహార్లు అర్పించారు. అన్నపురెడ్డిపల్లి మండలంలోని బుచ్చన్నగూడెం, కొండాయిగూడెం గ్రామాల్లో ముఖ్తార్ పాషా ఐదవ వర్ధంతి సందర్భంగా నాయకులు శుక్రవారం సమావేశమయ్యారు. నాయకులు కిసరి రామారావు, కారం వెంకటేశ్వర్లు సమక్షంలో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో సిపిఐ(ఎంఎల్ న్యూడెమోక్రసీ)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్కే ఉమర్ మాట్లాడుతూ పార్టీ ఉద్యమాల్లో... ఐఎఫ్టియు నిర్మాణంలో...చురుగ్గా పాల్గొని. ఆదివాసీలు, కార్మికులు తరపున హక్కులు కోసం అలుపెరగని ఎన్నో పోరాటాలు చేశాడన్నారు. ప్రజల పక్షాన పోరాడి. తుది శ్వాస విడిచిన పోరాటయోధుడన్నారు. విప్లవ పార్టీల ఐక్యత కోసం పాష చేసిన కృషిని మరవకూడదని. ఆయన ఆశయాలను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు, కార్యకర్తలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ సబ్ డివిజన్ నాయకులు కిసరి రామారావు. నాయకులు సవలం చిన్నవెంకటేశ్వర్లు, తాటి సీతారాములు, కిసరి రంగారావు, గడ్డం సౌందర్య, కిసరి పోసం భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు లాస్య ఎంపిక...

**లక్షి మ్మదేవిపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**



ఈ నెల 12వ తేదీ ఆదివారం రోజున హైదరాబాద్ లోని మణికొండలో ఉన్న భాష్యం బ్లూమ్ పాఠశాలలో ఆదియోగి పరమేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యం లో నిర్వహించబడుతున్న రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు పోటీలకు కొత్తగూడెంలోని వివేకవర్ధిని డిగ్రీ కళాశాల విద్యార్థిని లాస్య ఎంపిక అయినట్లు యోగ గురువు గుమలాపురం సత్యనారాయణ తెలియచేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సతీష్, పి డి మల్లేశ్ లు రాష్ట్ర స్థాయిలో కూడా విజయాన్ని సాధించాలి అని అభినందనలు తెలిపారు.

## స్థానిక ఎన్నికలలో ఎస్సి రిజర్వేషన్ సున్నా

**ములకలపల్లి అక్టోబర్ 10 ప్రభాతవార్త :**



స్థానిక ఎన్నికలల్లో ఎస్సి లకు రిజర్వేషన్లు కేటాయించకపోవడంపై ఎంఆర్పీఎస్, మాల మహానాడు నాయకులు మరియు ఇతర సీనియర్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఈ చర్య రాజ్యాంగ విరుద్ధం అని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియలో జరిగిన లోపాలపై తక్షణమే జోక్యం చేసుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు గంటా శ్రీనివాస్ రావు, మాల మహానాడు మండల నాయకులు వరకా రుక్మద్దరావు, అలాగే సీనియర్ నాయకులు గుమ్మడి దేవస్వామి, కాళ్ళ నాగరాజు, మరియు అడ్వకేట్ గోలి సందీప్ కుమార్ సంయుక్తంగా శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఎస్సీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల్సిన రాజ్యాంగ బాధ్యతను ప్రభుత్వం విస్మరించి, ఖిసున్నా (0)ఖి రిజర్వేషన్లు కేటాయించడం సామాజిక న్యాయాన్ని పూర్తిగా కాలరాయడమేనని నాయకులు మండిపడ్డారు. జిల్లాలో చెప్పుకోదగిన సంఖ్యలో ఉన్న ఎస్సీ జనాభాకు స్థానిక పాలనలో ప్రాతినిధ్యం లేకుండా పోతుందని, దీని వలన వారి సమస్యలు పరిష్కారం కాకుండా పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వ యంత్రాంగం మరియు అధికారుల బాధ్యతారాహిత్యాన్ని తీవ్రంగా ఖండించారు. రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియలో జరిగిన లోపాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగేంత వరకు, జిల్లాలోని ఎస్సీ సమాజం మరియు వారికి మద్దతు ఇచ్చే ప్రజా సంఘాలతో కలిసి పోరాటం చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## గుంపెన సొసైటీకి బదిలీపై వెళ్తున్న ములకలపల్లి సీఈఓ శ్రీనివాస్‌కు ఘన సన్మానం

**ములకలపల్లి అక్టోబర్ 10 ప్రభాతవార్త :**



ములకలపల్లి సొసైటీ సీఈఓగా పనిచేస్తున్న కుంచరపు శ్రీనివాస్ బదిలీపై గుంపెన సొసైటీకి సీఈఓగా వెళ్తున్న సందర్భంగా శుక్రవారం సొసైటీ కార్యాలయంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు సన్మానం జరిగింది. సొసైటీ చైర్మన్ నడిపల్లి సునంద మరియు డైరెక్టర్లు, గ్రామస్తులు ఆయనను అభినందిస్తూ సత్కరించారు. రైతులకు చేసిన సేవలకు కొనియాడారుఈ సందర్భంగా సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు మాట్లాడుతూ, శ్రీనివాస్ గారు అనేక సంవత్సరాలుగా సొసైటీ సీఈఓగా పనిచేస్తూ రైతులకు విశేష సేవలు అందించారని కొనియాడారు. ఆయన సేవలను స్మరించుకుంటూ, కొత్త స్థానంలో కూడా విజయవంతం కావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటీ ప్రసాద్, సొసైటీ డైరెక్టర్లు రవికుమార్, గోపాలరావు, సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, రైతులు పువ్వాళ లలితారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొని శ్రీనివాస్‌ను అభినందించారు.




## ఎస్‌జిఎఫ్ జిల్లా స్థాయి పోటీలో ములకలపల్లి విద్యార్థుల ఘన విజయం..

**- రాష్ట్ర స్థాయికి ఎంపిక**

**ములకలపల్లి, అక్టోబర్ 10, (ప్రభాతవార్త):**




భద్రాద్రి జిల్లా క్రీడా రంగంలో ములకలపల్లి మండలం, ఎన్ జగన్నాథపురం పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో అక్టోబర్ 8, 9 తేదీలలో జరిగిన ఎస్జిఎఫ్ జిల్లా స్థాయి పోటీల్లో ఈ విద్యార్థులు అద్భుత ప్రదర్శన చేసి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. 8 జోన్‌ల నుండి వచ్చిన విద్యార్థులతో పోటీపడి వీరు ఈ ఘనత సాధించారు. అండర్ 17 విభాగంలో డబుల్ మెడల్స్ పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతున్న విద్యార్థి కత్రి దాసు అండర్ 17 విభాగంలో రెండు సిల్వర్ మెడల్స్‌ను సాధించడం విశేషం. షాట్ పుట్ మరియు డిస్కస్ త్రో ఈవెంట్లలో సిల్వర్ మెడల్స్ గెలుచుకుని, రాష్ట్ర స్థాయికి ఎన్నికయ్యాడు. అదే తరగతికి చెందిన జు రోహిత్ హై జంప్‌లో సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత పొందాడు. కబడ్డీ, లాంగ్ జంప్‌లో దీక్షి క డబుల్ ఎంట్రీఅండర్ 14 విభాగంలో, 9వ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని తీ దీక్షి క లాంగ్ జంప్‌లో సిల్వర్ మెడల్ గెలుచుకుంది. అంతేకాకుండా, ఆమె కబడ్డీ క్రీడాంశంలో కూడా రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం ద్వారా ఈ ఘనతను మరింత పెంచింది. పాఠశాల అభినందనలువిద్యార్థులు సాధించిన ఈ విజయం పట్ల పాఠశాల యాజమాన్యం, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకట నరసమ్మ, పాఠశాల సిబ్బంది, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థినీ విద్యార్థులు విజేతలకు అభినందనలు తెలిపారు. పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తెచ్చిన ఈ విద్యార్థులను శుక్రవారం జరిగిన ప్రార్థనా సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు మరియు సిబ్బంది ప్రత్యేకంగా సత్కరించారు. రాష్ట్ర స్థాయి పోటీలలోనూ విజయం సాధించాలని ఆకాంక్షి ంచారు.

## హైకోర్టు స్టేపై కాంగ్రెస్ నాయకుడు సురభి ఆగ్రహం



**ములకలపల్లి అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే విధించడంతో రాజకీయ దుమారం చెలరేగిందని కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సార్వత్రిక ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటిసారిగా కుల గణన నిర్వహించిందని అన్నారు. ఈ గణన ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి, దేశానికే ఆదర్శంగా నిలిచామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లకు పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. హైకోర్టు స్టే విధించడంపై కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్... బీఆర్ఎస్ (తీళీళీ) మరియు బీజేపీ (తీరిశి) పార్టీలపై తీవ్ర ఆరోపణలు చేశారు. స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌తో పాటు జీవో 9పై హైకోర్టు స్టే ఇవ్వడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాక, బీఆర్ఎస్‌బీజేపీ ఒక్కటై బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ కొలిక్కి వచ్చిందనుకున్న సమయంలో కోర్టు రావడం, బీసీల నోటికాడ కూడు లాగేయడం శోచనీయమన్నారు. రిజర్వేషన్లకు అడ్డుపడిన

# రిటైరైన ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

**- తాసిల్దార్‌కు టిపిపిఆర్‌పిఏ వినతి పత్రం**

మధిర అక్టోబర్ 10 ప్రభాతవార్త :

2024 మార్చి నుండి రిటైరైన ఉద్యోగుల పెన్షనరీ బెనిఫిట్స్ (గ్రాట్యూటీ, కమ్యుటెడ్ వాల్యు ఆఫ్ పెన్షన్ (సీవీపీ), దాచుకొన్న సొమ్ము జీపీఎఫ్, జీఐఎస్ ఎరండ్ లీవు సొమ్ములు, ఇతర అరియర్స్ ను వెంటనే చెల్లించాలని కోరుతూ తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబుకు మెమోరాండం ను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి ఈ మెమోరాండం పంపాలని మధిర తహసీల్దార్ కు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. సాంబయ్య, మీరా ఖాన్, సీనియర్ నాయకులు అనుమోలు భాస్కర్ రావు లు కోరారు. 20 నెలల నుండి పెన్షనరీ బెనిఫిట్స్ అందక రిటైరైన ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మానసిక ఆందోళన, అనారోగ్యం కలిగి కొంతమంది మరణించారని తహసీల్దార్ కు వివరించారు. ప్రభుత్వానికి



అనేకసార్లు ప్రాతినిధ్యం చేశామని, కోర్టు ఉత్తర్వుల ను కూడా పట్టించుకోవడం లేదని, రిటైరైన కొంతమందికి అక్రమ పద్ధతిలో విడుదల అవుతున్నాయని తెలిపారు. డివిజన్ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు మొండ్రు ఆశీర్వాదం, సీనియర్ నాయకులు చాగంటి సూర్యనారాయణ, బోజెడ్ల ప్రభాకర్, ౹. సాంబ శివ రావు, బుచ్చిబాబు, , రాఘవులు , కోన బాబు రావు, చెరుకూరి వెంకట రావు, కర్నాటి కృష్ణా రావు, కే అమరలింగం, ధనిశెట్టి భాస్కర రావు , మహిళా నాయకులు కస్తూరి బాయ్, దేవమని తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

**- పెద్దమండవ - బాణాపురం రహదారిలో విషాదం**

**- ఒక బాలుడు అక్కడికక్కడే మృతి, బాలిక హాస్పటల్లో మృతి**





ప్రభాతవార్త ముదిగొండ:

ముదిగొండ మండలంలోని పెద్దమండవ - బాణాపురం రహదారిలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం, పెద్దమండవ గ్రామానికి చెందిన ముగ్గురు - ఒక బాలిక, ఇద్దరు బాలురు - ద్విచక్రవాహనంపై ఖమ్మం వెళ్తుండగా, బాణాపురం - పెద్దమండవ మార్గంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ట్రక్కును ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని. ఈ ఘటనలో నవీన్ అనే బాలుడు ఘటన స్థలంలోనే మృతి మృతి చెందగా. బాలిక సనా (వయస్సు 10), తీవ్రంగా గాయపడిన ఆమెను ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. ఇంకొకరు, సాయి అనే యువకుడు (17), ప్రస్తుతం ఖమ్మంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ముదిగొండ సీఐ మురళి తెలిపారు

# వ్యక్తి వద్ద బంగారం తస్కరణ

**- నిందితులని కోర్టులో హాజరుపరిచిన కొత్తగూడెం వన్ టౌన్ పోలీసులు..**

కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:

మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తిని అద్దె ఆటోలో తీసుకెళ్లి మార్గమధ్యంలో అతని వద్ద ఉన్న బంగారపు ఉంగరాలను తస్కరించిన వ్యక్తులను ఈ రోజు కొత్తగూడెం వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడంతోపాటు వారి వద్ద నుంచి బంగారం రికవరీ చేసి నిందితులను కోర్టులో హాజరు పరిచారు. ప్రాథమిక వివరాలు ఇలా ఉన్నాయి.. ఈ నెల 3వ తేదీన మద్యం మత్తులో పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఉన్న నర్సయ్య అనే వ్యక్తిని సబ్బరపు ప్రవీణ్ మరియు సబ్బరపు వరుణ్ అనే ఇద్దరు వ్యక్తులు ఒక కిరాయి ఆటోని ఆపి ఇంటి వద్ద దింపాలని ఆటోలో ఎక్కించుకొని బయలుదేరారు. మార్గమధ్యంలో రామవరం బ్రిడ్జి వద్ద అతన్ని ఆటోలో నుంచి దించి ఆటో వెళ్ళిపోయాక నరసయ్య వేలుకి ఉన్న రెండు బంగారు ఉంగరాలు తస్కరించి పారిపోయారు. వారిపై కేసు నమోదు కాగానే ఈరోజు వారిని పట్టుకుని వారి వద్ద నుండి దొంగిలించిన రెండు బంగారు ఉంగరాలని స్వాధీన పరచుకుని నిందితులని అరెస్ట్ చేసి కోర్ట్ ముందు హాజరు పరచనైనదని వన్ టౌన్ సీఐ కరుణాకర్ వివరాలను వెల్లడించారు.

# ఎంబీబీఎస్ సీట్లు సాధించిన సారపాక విద్యార్థినీలు





సారపాక, ప్రభాత వార్త:

ఇటీవల నీట్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి ఎంబీబీఎస్ సీటును సాధించిన బూర్గంపాడు మండలం సారపాక గ్రామానికి చెందిన పునుగుపాటి రాంబాబు,స్రవంతి దంపతుల కుమార్తె పునుగుపాటి మనస్విని కామారెడ్డి లో ఫ్రీ సీటు సాధించగా , అదే గ్రామానికి చెందిన యారం చంద్రపూర్ణారెడ్డి వెంకటలక్ష్మి ౖ దంపతుల కుమార్తె శ్రావణి నల్గొండలో ఫ్రీ ఎంబీబీఎస్ సీటు సాధించగా శ్రీ వశిష్ట, విద్యాసంస్థల యాజమాన్యం జిల్లా బాధ్యులు, ఏజీఎం ఉపేందర్ రావు, ప్రిన్సిపాల్ నవేంద్ర కుమార్ శుక్రవారం ఘనంగా శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంబిబిఎస్ గవర్నమెంట్ సీట్ సాధించిన పునుగుపాటి మనస్విని, యారం శ్రావణి మాట్లాడుతూ మనకు స్పష్టమైన లక్ష ్యం అనేది ఉంటే ఎంత కష్టమైనా సాధించవచ్చు అని ప్రతి విద్యార్థినీ విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాలని గుర్తించి కష్టపడి చదువుకోవాలన్నారు. శ్రీ వశిష్ట కాలేజీ ఏజీఎం ఉపేందర్ రావు మాట్లాడుతూ సారపాకలో ఒక సాధారణ కుటుంబానికి చెందిన విద్యార్థినీలు, గవర్నమెంట్, ప్రయివేట్, సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్ వరకు చదువుకొని హైదరాబాదులోని శ్రీ వశిష్ట కాలేజీలో కోచింగ్ తీసుకొని నీట్ లో ఉత్తీర్ణత సాధించడం నిజంగా హర్షించదగ్గ విషయమని ఇంతకుముందు ఇదే పినపాక నియోజవర్గానికి చెందిన బుర్రుగడ్డ జగదీష్ శ్రీ వశిష్టలోనే కోచింగ్ తీసుకొని గవర్నమెంట్ సాధించాడని, ముందుగా వారి తల్లిదండ్రులకు అభినందిస్తూ రానున్న రోజుల్లో మరిన్ని ఉత్తమ ఫలితాలు శ్రీ వశిష్ట కాలేజీ నుండి సాధించాలని ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ఆకాంక్షి ంచారు. పిల్లలు అద్భుత విజయాలను సాధించినప్పుడు తల్లిదండ్రులు సంతోషిస్తారని శ్రీ వశిష్ట ఏజీఎమ్ ఉపేందర్ రావు, ప్రిన్సిపల్

# కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న**

పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 10:




ఆశ్రమ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం వర్కర్లు పడుతున్న బాధను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని, గత 28 రోజుల నుంచి చేస్తున్న సమ్మెను గుర్తించి వారి పెండింగ్ జీతాలతో పాటు ప్రస్తుతం జీతాలు పెంచి ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న కోరారు. మండల పరిధిలోని ఐలాపురం ఆశ్రమ పాఠశాల తనిఖీకి వచ్చిన తాసిల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీ వెంకటేశ్వరరావును కలిసిన ఆశ్రమ పాఠశాల వర్కర్లు తమ సమస్యలను అధికారులకు విన్నవించారు. కొన్ని నెలలుగా జీతాలు రాక సిబ్బంది కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయ ఉద్యమ నేతకు ఘన నివాళి

బోనకల్, ప్రభాతవార్త:



యుటిఎఫ్ పూర్వ అధ్యక్షులు నాగటి నారాయణ తృతీయ వర్ధంతి టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు వారి స్వగ్రామం పెద్ద బీరవల్లి గ్రామంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యుటిఎఫ్ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసిన కామ్రేడ్ నాగటి నారాయణ ఉపాధ్యాయ ఉద్యమానికి ఎనలేని సేవ చేశారని, ఉపాధ్యాయ ఉద్యమ రథసారథిగా ఉపాధ్యాయులకు అనేక ప్రయోజనాలు సాధించి పెట్టారని, కడవరకు తాను సమ సమాజ స్థాపన నవ సమాజ నిర్మాణం కోసం, ప్రభుత్వ విద్యారంగా బలోపేతం కోసం కృషి చేశారని అన్నారు. నేటి ఉపాధ్యాయ ఉద్యమానికి ఆదర్శనీయమని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి. గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# జెసిబి సహాయంతో చర్చిని సిలువను కూల్చివేసిన స్థలాన్ని పరిశీలించిన తహసిల్దార్ మద్దెల రమాదేవి

బోనకల్, ప్రభాతవార్త:




మండల పరిధిలో గోవిందపురం ఎల్ గ్రామంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు 9:30 గంటల సమయంలో జెసిబి సహాయంతో చర్చిని సిలువను కూల్చివేసి ఎన్ఎస్పి కాలువలలో పడవేశారు. విషయం తెలుసుకున్న మండల తహసిల్దార్ శుక్రవారం సంఘటన స్థలానికి చేరుకొని కార్యాలయ సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి. బాధితుడు కొత్తపల్లి రాంబాబును వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిలువ ను జెసిబి సహాయంతో ఎన్ఎస్పి కాలువలు పడవేసిన స్థలాన్ని కూడా పరిశీలించి చర్చి బాధితులు కొత్తపల్లి రాంబాబు, గ్రామస్తుల సమక్షంలో పంచనామా చేసి సిలువను తహసీల్దార్ కార్యాలయం కు తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ వసీదా సుల్తానా జి పి ఓ లు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# మట్టి మాఫియా... మళ్ళీ రెచ్చిపోతోంది..!!

- నిలువెత్తు గుట్టలను తోడేస్తున్నారు
- కాకర్ల పాలగుట్ట ప్రాంతంలో తవ్వకాలు
- అధికారుల ఆదేశాలు బేఖాతర్..!?

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 10 :**

మండలంలో మట్టి మాఫియా మళ్లీ రెచ్చిపోతోంది. ఏ పార్టీ అధికారంలో ఉంటే వారి పంచన చేరి ఇష్టారాజ్యాంగా మట్టిని అక్రమార్కులు తవ్వేసుకుంటున్నారు. ఈ అక్రమ మట్టి వ్యాపారానికి ఒక్కో ప్రాంతంలో ఒక్కో ముఠాగా ఏర్పడుతున్నారు. గుండెపుడి, జూలూరుపాడు, కాకర్ల, బేతాళపాడు రెవిన్యూ ప్రాంతాల్లో మట్టి మాఫియా ఆగడాలు అంతా ఇంతా కాదు. అదేమంటే ఇందిరమ్మ ఇళ్లకు మట్టి అవసరం అని పేరు వాడేసుకుంటున్నారు. మసక చీకటి పడిందంటే చాలు మట్టిని అక్రమంగా తరలించేస్తున్నారు. ఇది పూర్తి ఏజెన్సీ ప్రాంతం. ఇక్కడ చట్టపరమైన నిబంధనలు అమలు జరగాల్సి ఉంటుంది. మట్టి మాఫియా ఏజెన్సీ నిబంధనలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. మట్టి మాఫియాకు రాజకీయ అండదండలు పుష్కలంగా తోడవడంతో ఆగడాలు మరింత పెచ్చు మీరుతున్నాయి. నిలువెత్తు గుట్టలను జెసిబిలతో తవ్వి టిప్పర్లు, ట్రాక్టర్లతో మట్టిని దూర ప్రాంతాలకు కూడా తరలిస్తూ అక్రమ వ్యాపారాన్ని మూడు పూలు ఆరు కాయలుగా విస్తరింపచేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతమే కాకుండా రెవెన్యూ, ఇరిగేషన్, సీలింగ్ వంటి ప్రభుత్వ భూముల్లోని ఎత్తైన గుట్టలను యథేచ్ఛగా తవ్వుతున్నారు. చివరకు సీతారామ ప్రాజెక్టు కాలువ మట్టిని కూడా అక్రమార్కులు వదలడం లేదు. కొంతమంది సీలింగ్ భూములకు





పట్టాలు సృష్టించుకుని తప్పుడు ధృవపత్రాలతో అనుమతులు పొంది దర్జాగా మట్టి దోపిడీ చేస్తున్నారు. రాత్రివేళ మట్టి దందా జరుగుతుండటంతో అధికారులకు కూడా తలనొప్పిగా మారింది. జెసిబి యంత్రాల నిర్వాహకులతో నెల రోజుల క్రితం రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అనుమతులు లేకుండా తవ్వకాలు జరిపితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయినా అధికార యంత్రాంగం ఆదేశాలను మాఫియా బేఖాతర్ చేస్తోంది. ఒక్కోసారి జెసిబిలు, ట్రాక్టర్లు పట్టుబడిన సమయంలో అధికారులపై రాజకీయ పైరవీలు, ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. మట్టి మాఫియా కారణంగా గుట్టలతో పాటు ఏళ్ల నాటి చెట్లను కూడా పీకేస్తున్నారు. పచ్చని పర్యావరణాన్ని, ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు. కాకర్ల గ్రామ సమీపంలోని ఎత్తైన పాలగుట్ట ప్రాంతంలో నాణ్యమైన గ్రావెల్ లభిస్తోంది. ఇది ప్రకృతి ప్రసాదించిన ప్రజల సహజ సంపద. ఇటీవల ఇక్కడి విలువైన సంపదపై కూడా మాఫియా కన్నుపడింది. రాత్రి సమయాల్లో జెసిబిలతో మట్టిని తవ్వి తరలిస్తున్నారు. పాలగుట్ట దిగువన ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టిని తరలించేందుకు పెద్ద క్వారీలను ఏర్పాటు చేశారు. ఒక్కో ట్రక్కు మట్టి దూరాన్ని బట్టి రూ 800 నుంచి రూ 1200లు, ఒక్కో టిప్పర్ మట్టి దూరాన్ని బట్టి రూ 4 వేల నుంచి రూ 7 వేల వరకు ధర నిర్ణయిస్తున్నారు. మార్కెట్లో గ్రావెల్ కు డిమాండ్ ఉండటంతో ఇష్టారాజ్యంగా ధరను పెంచేస్తున్నారు. ప్రజల అవసరాన్ని ఆసరా చేసుకుని జనం దగ్గర నుంచి డబ్బులు గుంజేస్తున్నారు. మండలంలో మట్టి మాఫియా అక్రమాలపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి, నియంత్రణకు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజానీకం కోరుతోంది.

# అడుగడుగునా అడ్డంకులు..!

- నూతన ఓసి కోసం యువత ఎదురుచూపులు
- ఉపాధి లభిస్తే ఉన్న ఊర్లోనే దర్జాగా కుటుంబాన్ని పోషించుకోవచ్చనే ఆశలు
- ఫారెస్ట్, పర్యావరణ శాఖల నుండి అనుమతులు
- గని ఏర్పాటుకు ప్యాకేజీ ఇవ్వాలంటున్న నిర్వాసితులు
- నూతన ఓసి ఏర్పాటు కాకపోతే ఇల్లందు మనుగడ కష్టమే

**ఇల్లందు రూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

గత కొంతకాలంగా నూతన ఓసి ప్రారంభం పై అడుగడుగునా అడ్డంకులు ఏర్పడుతున్నాయి. గని ప్రారంభిస్తే ఉన్న పర్మినెంట్ కార్మికులతో పాటు, కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉపాధి లభిస్తుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా చాలామందికి జీవనాధారం ఏర్పాటు అవుతుంది. ఉన్నత చదువులు చదువుకున్న యువత తమ ఊర్లోనే జీవనోపాధి కోసం ఎదురుచూస్తున్నారు. నూతన గాని ప్రారంభం అయితే ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని ఆశగా నిరీక్షి స్తున్నారు. కానీ నూతన గాని ఏర్పాటు కావాలంటే మరికొన్ని నెలలు ఎదురు చూడక తప్పదనిపించడం లేదు. జెకె 5 ఓసి లో బొగ్గు ఉత్పత్తి ఆగిపోవడంతో అక్కడ పని చేస్తున్న పర్మినెంట్ కార్మికులు ఇతర ప్రాంతాలకు బదిలీ చేసే ప్రయత్నాలతో పాటు యంత్రాలను ఇతర ఏరియాలకు తరలించారు. పర్మినెంట్ కార్మికుల్లో చాలామంది రిటైర్మెంట్ వయసుకు దగ్గరపడినవారు కావడంతో ఉన్న ఉద్యోగ సమయాన్ని ఇల్లందులోనే కొనసాగిస్తే బాగుంటదని అభిప్రాయాన్ని వెల్లడిస్తున్నారు. ఆరోగ్య రీత్యా ఎంతోమంది అవస్థలు ఎదుర్కొంటూ డ్యూటీకి హాజరవుతున్నారు. కొంతమంది కారుణ్య నియామకాల కింద తమ వారసులకు ఉద్యోగాలు ఇప్పించే ప్రయత్నాలను ప్రారంభించారు. ఇకపోతే ఔట్సోర్సింగ్, కాంటాక్ట్ కార్మికుల జీవన పరిస్థితి దుర్భరంగా మారింది. పర్మినెంట్ కార్మికులకు దిక్కులేదు. ఇక తమ భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారైందని మదన పడుతున్నారు. నూతన ఓసి ప్రారంభమైతే ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తూ తమ కుటుంబాలను పోషించుకోవచ్చని ఆశగా కాలం వెల్లదీస్తున్నారు. మరికొంతమంది మాత్రం ఉన్న ఊరును వదిలి సుదూర ప్రాంతాలు పట్టణాలకు వలస వెళ్లి నెలసరి జీతాలకు పనులు చేసుకుంటూ బతుకు బండిని లాగుతున్నారు. ఇప్పటికే వ్యాపార, వాణిజ్య సముదాయాలు ఇల్లందులో దెబ్బతింటున్నాయి. దుకాణాలు తెలిసి ఉంచుతున్న కొనుగోలు చేసేవారు లేక కిరాయిలు కూడా కట్టలేని పరిస్థితిలో ఇల్లందువాసులో ఉంటున్నారు. గతంలో ఇల్లందులో బొగ్గు బావులు చాలా ఉండేవి. నాడు కార్మికులు ఎనిమిదో తారీఖున జీతాలు తీసుకునేందుకు బారులు తీరేవారు. ప్రతినెల 1 నుండి 20 తేది వరకు ఇల్లందు ప్రాంతమంతా సందడిగా, జాతరగా మారేది. నెల ఆఖరి పది రోజుల్లో అంతంతమాత్రంగా ఉన్న పది రోజులు దాటగానే మళ్లీ పాతకాల కొట్టుకు వచ్చేది. అప్పులు, చేతి బదులు కావాలన్నా ఇచ్చేవారు చాలామంది ఉండేవారు. నేడు మాత్రం దీనికి విరుద్ధంగా తయారైంది. కార్మికులందరూ బదిలీపై వెళ్లగా ఉన్న కార్మికులకు బదిలీపై ఇతర ప్రాంతాలకు పంపించేందుకు ఏరియా సింగరేణి యాజమాన్యం ప్రణాళికలు సిద్ధం చేస్తుండడంతో వ్యాపార, వాణిజ్య సముదాలకు గిరాకీ లేకుండా పోతుంది. చుట్టుపక్కల ఉన్న రైతులు, జనాలతోనే వ్యాపారాలు తమ వ్యాపారాన్ని




నెట్టకొస్తున్నారు. పరిశ్రమలు, నూతన గనులు ప్రారంభమై అవకాశం లేకపోవడంతో కొంతమంది ఇతర నగరాలకు వలస వెళ్లి కుటుంబాలతో కలిసి పని చేసుకుంటూ జీవన పది పొందుతున్నారు. నూతన గని ఏర్పాటు కావాలంటే పర్యావరణ, ఫారెస్ట్ శాఖల అనుమతులు లభిస్తేనే ప్రారంభం చేయవచ్చని సింగరేణి అధికారులు చెబుతున్నారు. కొన్ని రోజుల తర్వాత అనుమతులు వస్తే మరో అటంకం ఏర్పడింది. మండల పరిధిలోని విజయలక్ష్మి నగర్, తిలక్ నగర్ ప్రాంతాలు నూతన గని ఏర్పాటు స్థలంలో ఉన్నాయి. అక్కడి గ్రామ పంచాయతీల వాసులు తాము ఇల్లు ఖాళీ చేసి సింగరేణి వారికి స్థలాలు ఇవ్వాలంటే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. సింగరేణి యాజమాన్యం మొండి పట్టుతో పనులు ప్రారంభించాలని చూస్తే అడ్డు తగులుతామని కారకండీగా తేల్చి చెబుతున్నారు. కొందరు రైతులు ఎస్టీ జాతీయ కమిషన్ ని కలిసి తమ సమస్యను పరిష్కరించాలని వినతులు ఇచ్చారు. చేసేదేమీ లేక సింగరేణి యాజమాన్యం సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఎదురుచూస్తుంది. వీరిద్దరి మధ్యలో ఇల్లందులో ఉన్న యువత జీవన ఉపాధి లేక రోజు రోజుకు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. త్వరగా నూతన ఓసిని ఏర్పాటు చేస్తే ఇల్లందుకు మనుగడ లభిస్తుందని లేకపోతే బొందలగడ్డగా మారే అవకాశం ఉందని ఇల్లందువాసులు పేర్కొంటున్నారు.

# నాపై ఇసుక కాంట్రాక్టర్ దాడి చేశారు

- సీఐ, ఎస్సైల సమక్షంలోనే భౌతికదాడి జరిగింది
- కమలాపురం రైతు, సింగరేణి ఉద్యోగి మణుగూరు ఎస్‌డీపీవోకు ఫిర్యాదు

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 10 :**



నాపై చినరావిగూడెం ఇసుకక్వారీ రైజింగ్ కాంట్రాక్టర్ భౌతికదాడికి పాల్పడ్డాడని, సాక్షాత్తు మణుగూరు స్టేషన్‌హౌస్ ఆఫీసర్, ఎస్సైల సమక్షంలోనే విచక్షణా రహితంగా ముఖంపై పిడిగుద్దులు గుద్దడంతో పెదవి పగిలి తీవ్ర రక్తస్రావం జరిగిందని మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కమలాపురం గ్రామానికి చెందిన సింగరేణి ఉద్యోగి, రైతు అయిన మునిగెల నాగేశ్వరరావు మణుగూరు ఎస్‌డీపీవో వి.రవీంద్రారెడ్డికి శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 8న ఈఘటన జరగ్గా సంఘటనకు సంబంధించిన వివరాలు బాధితుని ఫిర్యాదుతో అలస్యంగా వెలుగులోకి వచ్చాయి. శుక్రవారం ఎస్‌డీపీవోకు ఫిర్యాదుచేసిన నాగేశ్వరరావు ఇందుకు సంబంధించిన వివరాలను విలేకరులతో పంచుకున్నారు. కమలాపురం గ్రామానికి చెందిన మునిగల నాగేశ్వరరావు తన పొలం పనులకోసం ఇంటి నుంచి వెళ్తుండగా ఇసుక లారీలు అతని పైకి వేగంగా దూసుకురావడంతో వేగం తగ్గించాలని, లారీ డ్రైవర్లను అభ్యర్థించిన మీదట సమీపంలో ఇసుక లోడ్ లారీలకు పట్టాలు కడుతున్న ర్యాంప్ నిర్వాహకులు తనపై దుర్భాషలాడారని ఆయన ఆరోపించారు. ర్యాంపు నిర్వాహకులు లారీల వేగాన్ని నియంత్రించడం లేదని ఇసుక లారీల మూలంగా మనుషుల ప్రాణాలుపోతే ఏలా అని ప్రశ్నించిన నేపథ్యంలో ఇసుకర్యాంపు నడిపే రైజింగ్ కాంట్రాక్టర్ గంట్ల రమేష్ వెంటనే మునిగెల నాగేశ్వరరావుకు ఫోన్ చేయగా ఇరువరి మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ వాగ్వివాదంపై రైజింగ్ కాంట్రాక్టర్ మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో నాగేశ్వరరావుపై ఫిర్యాదు చేయడంతో సీఐ పాటి నాగబాబు మునిగెల నాగేశ్వరరావును పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు. స్టేషన్‌ను వెళ్లిన నాగేశ్వరరావు అక్కడ జరిగిన సంఘటనను సీఐకి వివరిస్తున్న క్రమంలో సీఐ వద్ద కూర్చొని ఉన్న రైజింగ్ కాంట్రాక్టర్ గంట్ల రమేష్ తనపై ఇద్దరు పోలీసు అధికారుల ఎదురుగానే దాడి చేసి ముఖంపై పిడిగుద్దులు గుద్దడంతో గాయాలు అయ్యాయని నాగేశ్వరరావు తెలిపారు. తన పెదవులు పగిలి తీవ్ర రక్త స్రావం కావడంతో అక్కడే ఉన్న సీఐ, ఎస్సై, ఇద్దరు కానిస్టేబుల్స్ నీళ్ల బాటిల్ తీసుకువచ్చి తనకు ఇచ్చి కూర్చీలో కూర్చోపెట్టారని, ఈ విషయం బయటకు చెబితే నీపై ఎస్సీ, ఎస్టీ కేసు పెడుతామని బెధిరించినట్లు బాధితుడు విలేకర్లకు చెప్పాడు. ఈ విషయంపై తాను శుక్రవారం మణుగూరు ఎస్‌డీపీవో వి.రవీంద్రారెడ్డిని కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఏకంగా పోలీస్‌స్టేషన్‌లోనే సీఐ, ఎస్సై, ఇద్దరు కానిస్టేబుల్స్ సమక్షంలో తనపై ఇసుక ర్యాంపు రైజింగ్ కాంట్రాక్టర్ దాడిచేయడంతో ఈ ఘటనను తీవ్రంగా పరిగణించి సంబంధిత కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరినట్లు నాగేశ్వరరావు విలేకరులకు తెలిపారు.

# జిల్లాస్థాయి వాలీబాల్ క్రీడల్లో రాణించిన త్రివేణి విద్యార్థి

**లక్ష్మీ మ్రదేవిపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

స్థానిక లక్ష్మీ మ్రదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి జె.చరణ్ కుమార్ స్కూల్ గేమ్స్ పెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం ప్రకాశం స్టేడియం వేదికగా అక్టోబర్ 8, 9 తేదిలలో నిర్వహించిన "డిస్ట్రిక్ స్కూల్ గేమ్స్ మరియు స్పోర్ట్స్ మీట్ 2025"లో అండర్ 14 సంవత్సరంల కేటగిరిలో వాలీబాల్ ఈవెంట్ నందు రన్నర్ గా నిలిచారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థిని అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగములోను రాణించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ.కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి.సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ మరియు వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య,



# గట్టయ్య సెంటర్‌లో అక్రమ నిర్మాణాలపై ఖమ్మం కార్పొరేషన్ దండయాత్ర

**- రహదారుల విస్తరణకు నాంది పలికిన టౌన్ ప్లానింగ్ విభాగం చర్యలు**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 10:**



ఖమ్మం నగరంలో రహదారులపై పెరిగిపోతున్న ఆక్రమణలపై నగర పాలక సంస్థ అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. నగరాన్ని శుభ్రంగా, పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థ కల్పించాలనే లక్ష్యంతో అధికారులు శుక్రవారం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టారు. గట్టయ్య సెంటర్ నుండి మెయిన్ రోడ్డు వరకు రహదారులను ఆక్రమించి నిర్మించిన అక్రమ నిర్మాణాలు, షెడ్లు, వ్యాపార బోర్డులు, తాత్కాలిక గోడలు, చిన్న కట్టడాలను టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది తొలగించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీమతి వసుంధర, సూపర్వైజర్ సంతోష్ పర్యవేక్షణలో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (దీఆర్ఎఫ్) బృందం, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు. అధికారుల సమాచారం ప్రకారం, పలువురు వ్యాపారులు తమ దుకాణాల ముందు రహదారి పైకి బోర్డులు, షెల్ఫ్‌లు, ర్యాక్‌లు, వస్తువుల ప్రదర్శన కోసం ఏర్పాటు చేసిన నిర్మాణాలను గుర్తించారు. దీని వలన వాహనాలు సులభంగా ప్రయాణించలేకపోవడం, ట్రాఫిక్ జాం సమస్యలు తరచూ తలెత్తడం, పాదచారులకు ప్రమాదాలు సంభవించడం వంటి



పరిస్థితులు నెలకొన్నాయని అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో రహదారి విస్తరణ పనులు ప్రారంభించడానికి ముందు నగర పాలక సంస్థ ఇప్పటికే పలుమార్లు వ్యాపారులకు నోటీసులు జారీ చేసి ఆక్రమణలు తొలగించుకోవాలని హెచ్చరించింది. కానీ ఎవరూ పట్టించుకోకపోవడంతో, అధికారులు స్వయంగా శుక్రవారం ఉదయం బృందాలతో కలిసి యంత్రాల సహాయంతో అన్ని అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. టౌన్ ప్లానింగ్ ఏసిపి వసుంధర మాట్లాడుతూ, "నగరాన్ని శుభ్రంగా, సౌకర్యవంతంగా ఉంచడం అందరి బాధ్యత. రహదారులపై నిర్మాణాలు చేయడం చట్ట విరుద్ధం. భవిష్యత్తులో కూడా ఇలాంటి చర్యలు మరింత కఠినంగా కొనసాగుతాయి. ఎవరూ రహదారిని ఆక్రమించరాదు" అని హెచ్చరించారు. అదేవిధంగా, నగరంలో ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు, రోడ్డు ఆక్రమణలు ఉన్నా వాటిని గుర్తించి, సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. నగర ప్రజలు కూడా అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ చర్యలతో గట్టయ్య సెంటర్ పరిసర ప్రాంతాల్లో రహదారి విస్తరించడంతో ట్రాఫిక్ కొంత మేర సజావుగా మారిందని స్థానికులు అభినందించారు. ఖమ్మం కార్పొరేషన్ ఈ చర్యను నగరంలో రహదారి స్వచ్ఛత, సౌకర్యం దిశగా ఒక సానుకూల అడుగుగా

# ఖమ్మం నగరాన్ని శుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దే దిశగా జిల్లా కలెక్టర్ బిగ్ మిషన్

**- అక్టోబర్ 13 నుంచి 10 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ ప్రారంభం**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 10:**

ఖమ్మం నగరాన్ని శుభ్రంగా, పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కఠిన ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన పారిశుద్ధ్య సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి నగర శుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అక్టోబర్ 13 నుంచి 10 రోజుల పాటు నగర వ్యాప్తంగా ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా నగరంలోని ప్రతి వీధి, ప్రతి రోడ్డు, ప్రతి వార్డు శుభ్రంగా మెరిసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**కలెక్టర్ ప్రధాన ఆదేశాలు:** 10 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్: అక్టోబర్ 13 నుంచి ప్రారంభమై, నగరంలోని చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను పూర్తిగా శుభ్రం చేయాలి. డ్రైయిన్ పూడికతీత పనులు: 100 శాతం పూడికతీత పనులు పూర్తి చేయాలని, తీయబడిన పూడికను అదే రోజు తొలగించాలన్నారు. రోడ్ల శుభ్రత: ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లలో పేరుకుపోయిన మట్టి, చెత్త తొలగించి రోడ్లను మెరిసేలా చేయాలని ఆదేశించారు. జవాన్ వారీగా ప్రొఫార్మా: ప్రతిరోజు శుభ్రం చేసిన కిలోమీటర్ల వివరాలు నమోదు చేసే విధంగా ప్రొఫార్మా తయారు చేయాలని సూచించారు. ఫీల్డ్ ఫోటో రికార్డులు: శుభ్రత పనులు మొదట మరియు పూర్తయిన తర్వాత ఫోటోలు తీసి రికార్డు మెయింటెయిన్ చేయాలని అన్నారు. ప్రైవేట్ ఖాళీ స్థలాలు: యజమానులకు నోటీసులు ఇచ్చి ఖాళీ స్థలాలు, పిచ్చి మొక్కలు పూర్తిగా శుభ్రం చేయాలని ఆదేశించారు. నిర్మాణ వ్యర్థాలు: రోడ్లపై ఇసుక, కంకర, కట్టడపు పదార్థాలు ఉంచడం నిషేధమని



హెచ్చరించారు. ఫుట్‌పాత్ శుభ్రత: నగరంలోని ఫుట్‌పాత్‌లను నీటితో కడిగి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. హోటళ్లు, వ్యాపార సంస్థలు: బయట చెత్త వేస్తే వారి లైసెన్సులు రద్దు చేయాలని స్పష్టం చేశారు. రోడ్లలో గుంతలు తొలగింపు: 15 రోజులలో ప్రధాన రహదారులపై ఉన్న అన్ని గుంతలను పూడ్చివేయాలని ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ జవాన్ నుండి సహాయ కమిషనర్ వరకు ప్రతి ఒక్కరూ పూర్తి సమర్పణతో పనిచేయాలి. డ్రైవ్ సమయంలో ఎవరికీ సెలవులు ఉండవు. జవాన్‌లు ఉదయం తొలగానే ఫీల్డ్‌లో ఉండాలి. ఏ ప్రాంతం అపరిశుభ్రంగా ఉన్నా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవుఅని హెచ్చరించారు. అదనంగా, అవసరమైన అదనపు కార్మికులు, యంత్రాలు, వాహనాలు అందుబాటులో ఉంచాలని, డ్రైవ్ సమయంలో శానిటేషన్ పనులను రోజువారీగా సమీక్షి ంచనున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, నగర పరిశుభ్రత రెండూ సమానంగా ముఖ్యమని ఆయన అన్నారు. ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా, అందంగా మార్చడంలో ఈ ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ మైలురాయిగా నిలుస్తుందని, ప్రజలందరూ ఇందులో భాగస్వాములు కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్లు, జవాన్‌లు, అధికారులు పాల్గొన్నారు.

# రెనాల్ట్ రెనాల్ట్ నిస్సాన్‌కు ఎస్‌బిఐటి విద్యార్థుల ఎంపిక

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 10, ప్రభాతవార్త:**



ప్రముఖ అంతర్జాతీయ వాహన రంగ సంస్థ రెనాల్ట్ నిస్సాన్ కు తమ కళాశాలకు చెందిన 65 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శుక్రవారం కళాశాల ఆవరణలో జరిగిన ప్రాంగణ నియామకాలలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ... పెరుగుతున్న ప్రమాణాల దృష్ట్యా వాహన రంగంలో రానున్న రోజులలో మరింత ఆదరణ ఉంది అని కృష్ణ తెలిపారు. అత్యంత వేగంగా విస్తరిస్తున్న రంగాలలో వాహన రంగం ముందుంటుందని గుర్తు చేశారు. ఎంపికైన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని ఆశించారు. రెనాల్ట్ నిస్సాన్ వంటి అంతర్జాతీయ సంస్థలలో తమ విద్యార్థులు ఎంపిక అవ్వడం హర్షించ తగ్గ విషయం అని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. కేవలం సాఫ్ట్ వేర్ రంగంలోనే కాకుండా ఇతర కోర్ రంగాల వైపు కూడా యువత దృష్టి సారించాలని తద్వారా సమాజంలో సమతుల్యత పాటించగలమని తెలిపారు. ప్రొడక్షన్ ఇంజనీర్ ఉద్యోగాలకు జరిగిన ఎంపికలలో 136 మంది ఈ.సి.ఈ. మరియు ఈ.ఈ.ఈ. విద్యార్థులు పాల్గొనగా 112 మంది రాత పరీక్షలలో ఎంపికై తదుపరి మౌఖిక పరీక్షకు అర్హత సాధించారని, తుది పరీక్షలో 65 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక అయినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఇతర సదుపాలతో పాటు వార్షిక ఆధాయంగా 3.0 లక్షలు అందుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ ,టాలెంట్ ప్రో హెచ్.ఆర్ ఎగ్జిక్యూటివ్స్ యమ్. ప్రకాష్, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




# అయ్యప్పలకు అన్నదానం

**- పర్యావరణ పరిరక్షణ లక్ష్యం**
**- అభయ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ**

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 10(ప్రభాతవార్త) :**



ఖమ్మం కార్పొరేషన్ పరిధి నాలుగో డివిజన్ అభయ వెంకటేశ్వర స్వామి కాలనీ నందు వెలసిన స్వయంభు వెంకటేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప మాల ధరించిన స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానాన్ని అరటి ఆకులతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 8 నుండి నవంబర్ 17 వరకు 41 రోజుల పాటు ఏర్పాటు చేశామని ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. ఈ అన్నదానానికి నిత్యం ప్రస్తుతం 500 మంది స్వాములు హాజరవుతున్నట్లు రానునున్న రోజులలలో గత సంవత్సర మాదిరి గానే 2000వేల మంది స్వాములకు అన్న దాన కార్యక్రమం ఉంటుందని కమిటీ పేర్కొంది. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వారి భక్తి నీ చాటుకుంటున్నారు. అన్నదాన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రాల్లో పోషకాహార వారోత్సవాలు

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 10(ప్రభాతవార్త):** ఐసిడిఎస్ అంగన్వాడి కేంద్రాల్లో పోషకాహార వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఖమ్మం అర్బన్ సెక్టార్ సారధి నగర్ 6 సెంటర్లో తల్లుల సమావేశం నిర్వహించారు. వారికి పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. చక్కెర, నూనె యొక్క వాడకాన్ని తగ్గించేలా ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని అలవాటు చేసుకోవాలని పిల్లలకు జంక్ ఫుడ్ ని అలవాటు చేయకుండా ఇంటి వద్దనే పౌష్టికాహారాన్ని తయారు చేస్తూ పిల్లలకు తినిపించాలని తద్వారా కుటుంబం మొత్తం ఆరోగ్యవంతులవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యశీల, అంగన్వాడీ టీచర్ సుధారాద మరియు తల్లులు పాల్గొన్నారు.



# కరకగూడెం మండలానికి గర్వకారణం

**- ఒకే ఏడాదిలో ఎంబిబిఎస్ సీట్లు సాధించిన ఇద్దరు ముస్లిం యువతులు**

**- ఘనంగా సన్మానించిన ముస్లిం పెద్దలు**

కరకగూడెం, ప్రభాతవార్త:





మండల కేంద్రానికి చెందిన ఇద్దరు ముస్లిం మైనార్టీ యువతులు ఒకే సంవత్సరంలో ఎంబిబిఎస్ కోర్సులో ఎంపిక కావడంతో కరకగూడెం మండలానికి గర్వకారణంగా నిలిచారు. వీరిలో ఒకరు సయ్యద్ సమీనా తండ్రి సజ్జాద్ హుస్సేన్, మరొకరు మొహమ్మద్ ఆయేషా తండ్రి మహమ్మద్ రఫీ వీరు ఇద్దరూ ఎంబిబిఎస్ సీట్లు సాధించడం ద్వారా మైనార్టీ విద్యార్థులకు స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలిచారు. ఈ సందర్భంగా



ముస్లిం మైనార్టీ పెద్దలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ వారికి తల్లిదండ్రులకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. యువతులు తమ కృషి పట్టుదలతో ఎంబిబిఎస్ సీట్లు సాధించి కుటుంబానికి గ్రామానికి గర్వకారణమయ్యారాని అన్నారు. ఒకే సంవత్సరంలో ఇద్దరు ముస్లిం మైనార్టీ యువతులు ఎంబిబిఎస్ సీట్లు సాధించడం మండలానికి కూడా చాలా గర్వకారణం అని, అదేవిధంగా పిల్లలని ప్రోత్సహించి ఎంతో కష్టపడి ఈ స్థాయికి తీసుకొచ్చిన తల్లిదండ్రులకు గ్రామ ప్రజలు, బంధువులు స్నేహితులు, స్థానిక పెద్దలు వీరి విజయాన్ని హర్షిస్తూ అభినందనలు తెలిపారు. సమాజంలోని ఇతర విద్యార్థులు వీరి విజయాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత విద్యలో రాణించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలోముస్లిం మైనార్టీ పెద్దలు, మస్జిద్ ఇమామ్ సాబ్ లు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతతోనే మంచి ఆరోగ్యం

**- మణుగూరు కోర్టు మెజిస్ట్రేట్ కె.సూరిరెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్10 ః

మానసిక ప్రశాంతతోనే మంచి ఆరోగ్యమని మణుగూరు జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్‌కోర్ట్ మెజిస్ట్రేట్ కె.సూరిరెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మణుగూరు మండల లీగల్‌సెల్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన ప్రదర్శనలో పాల్గొని మాట్లాడారు. మానసిక ప్రశాంతతో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చునని ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎస్సై నగేష్, లీగల్‌ఎయిడ్ కౌన్సిల్ అంకం సర్వేశ్వరరావు, మణుగూరు



బార్ అసోసియేషన్ అధ్యక్షులు బద్దం శ్రీనివాసరెడ్డి, న్యాయవాదులు విజయారావు, చిర్రా రవికుమార్, కవిత, చిర్రా సరస్వతి, సునీత, పోశం భాస్కర్, రమేష్, శ్రీవిద్య కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పటాకుల షాపుల వద్ద జాగ్రత్తలు పాటించాలి

**- మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 10 ః

పటాకుల దుకాణాల వద్ద జాగ్రత్తలు పాటించాలని మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు డీఎస్పీ కార్యాలయంలో పటాకుల దుకాణాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎవరైనాసరే బాలకార్మికులను పనిలో పెట్టుకోవద్దన్నారు. అగ్నికి, ఎలక్ట్రికల్ వైర్లకు దూరంగా దుకాణాలు ఏర్పాటుచేసుకోవాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లో



నివాసగృహాల వద్ద బాణాసంచాను నిల్వచేయవద్దన్నారు. ఖచ్చితంగా నిల్వ ప్రదేశాల్లో రక్షణచర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ పాటి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## గారడీ మాటలతో మోసం చేశారు

**- 6గ్యారంటీలకు అడ్రస్సేలేదు**

**- గొర్రె కసాయోన్ని నమ్మినట్టు తెలంగాణ సమాజం రేవంత్‌ను నమ్మింది**

**- పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 10 ః

తెలంగాణ ప్రజలంతా గారడీ మాటలతో రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు నమ్మి మోసపోయారని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గొర్రె కసాయివాన్ని నమ్మినట్లు తెలంగాణ సమాజం రేవంత్‌రెడ్డిని నమ్మిందని, 6 గ్యారెంటీల పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ప్రభుత్వం వాటి ఊసు లేకుండానే పాలన సాగిస్తూ ప్రజలను ఘోరంగా మోసం చేస్తుందని కాంతారావు ఆరోపించారు. పక్కా ప్రణాళికతో అధికారం దక్కించుకున్న రేవంత్‌రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలను కూడా జరగకుండా చూసేందుకు యావత్ ప్రపంచం కితాబిచ్చిన కాళేశ్వరం ప్రాజెక్టును తప్పుపడుతూ ఎన్నికలు వాయిదావేస్తూ వచ్చారన్నారు. గడిచిన రెండేండ్లలో కేవలం గత ప్రభుత్వంలో కుంభకోణాలు జరిగాయంటూ కేసులు పెట్టడం, విచారణలు జరిపించడంతోనే కాలయాపనచేసి స్థానిక



ఎన్నికల ఊసు లేకుండా ప్రజలను మభ్యపెట్టాడని ఆయన అన్నారు. ప్రజాసమస్యలపై ప్రభుత్వానికి అవగాహనే లేదని, కాంగ్రెస్ ప్రభుత్వానికి సీనియార్టీ ఉంది కానీ ఎలాంటి సబ్జెక్టు లేదన్నారు. 50ఏళ్లలో సాధ్యంకాని అభివృద్ధి కేవలం 10ఏళ్లలో ఎలా సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ నాయకుల తీరు ప్రభుత్వ పాలన కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉందన్నారు. 42శాతం బీసీ రిజర్వేషన్ అమలుకాదని తెలిసి కూడా బిల్లుపెట్టి కాలయాపన చేశారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్‌పార్టీకి కర్రెకాల్చి వాతపెట్టేందుకు సిద్ధంగా ఉన్న సమయంలో బీసీ రిజర్వేషన్లు తెరపైకి తెచ్చారన్నారు. ప్రస్తుత నేపథ్యంలో స్థానిక పరిపాలన లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు దాపురించాయన్నారు. బీసీ రిజర్వేషన్ సాధించేందుకు, ప్రభుత్వ విధానాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ సిద్ధంగా ఉందని రేగా తెలిపారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, నూకారపు రమేష్, వట్టం రాంబాబు, ముత్యం బాబు, ఎడ్ల శ్రీను, అడపా అప్పారావు, యూసఫ్‌షరీఫ్, వేర్పుల సురేష్, తాతా రమణ, సృజన్ పాల్గొన్నారు.




## జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 10:



కొత్తగూడెం పట్టణంలో గల ప్రకాశం స్టేడియంలో అక్టోబర్ 8 9వ తేదీలలో నిర్వహించిన జిల్లాస్థాయి పాఠశాలల క్రీడా పోటీలలో ఇ బయ్యారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. అండర్ 14 బాలుర కబడ్డీ విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మూడోస్థానం కైవసం చేసుకోవడం జరిగింది. బాలుర అండర్ 14 కోకో విభాగంలో తృతీయ స్థానాన్ని కనీసం చేసుకోవడం జరిగింది. క్రీడలలో ఉత్తమ ప్రతిభను సాధించిన విద్యార్థులను పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తిరుపతిరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వీరన్న, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ చాటిన గ్రేస్ విద్యార్థులు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్10 ః



జిల్లాస్థాయి క్రీడాపోటీల్లో మణుగూరు గ్రేస్‌మిషన్ హైస్కూలు విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు క్యాంపస్ ఇన్‌చార్జి పుల్లారావు, ప్రిన్సిపాల్ మల్లేశ్వరరావులు తెలిపారు. జిల్లా స్థాయి క్రీడల్లో భాగంగా హైజంప్ అండర్ 14విభాగంలో వి.లక్ష్మణ్‌తేజ, కబడ్డీ విభాగంలో వై.అమూల్య, వాలీబాల్ విభాగంలో బి.రంజిత్, అండర్ 17 విభాగంలో వి.రాంచరణ్ కబడ్డీలో బహుమతి సాధించి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కీర్తిప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ సెక్రెటరీ జె.స్వామి, పీఈటీ టి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో బీసీల నిరసన ర్యాలీ

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 10 ః

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మణుగూరు బీసీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీలకు 42శాతం రిజర్వేషన్ వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు బీసీ మండల కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్య వ్యక్తులపై ఉదారంగా ఉండాలి

**- జడ్జి చంద్రిక**



**ఇల్లందు టౌన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**

మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తుల పట్ల ఉదార స్వభావం కలిగి ఉండాలని జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి సూచించారు. పట్టణంలోని మిషన్ స్కూల్ వద్ద నున్న గిరిజన బాలికల వసతి గృహంలో శుక్రవారం అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబంలో గానీ, సంఘంలో గాని, విద్యార్థుల్లో గాని మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే వారికి చేతనైనంత సహాయం చేయాలన్నారు. అదేవిధంగా ఇలాంటి వ్యక్తులు కనబడితే వారి సంరక్షణ కొరకు టోల్ ఫ్రీ నెంబర్(14416)కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. సంబంధిత అధికారులు వారిని సంరక్షణ కేంద్రానికి తీసుకెళ్లి వారి బాగోగులు చూసుకుంటారన్నారు. ముఖ్యంగా విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా శారీరిక వ్యాయమాలు, క్రీడా కార్యక్రమాలను అలవర్చుకొని మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థినీలకు గేమ్స్ కిట్ అందజేసి, పోటీ పరీక్షల్లో పాల్గొని విజయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, హాస్టల్ వార్డెన్ జ్యోతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో పోటీకి సిపిఎం సిద్ధం

**- సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబీ**

**ఇల్లందు రూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో పోటీ చేసేందుకు సిపిఎం పార్టీ సిద్ధంగా ఉందని సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబీ అన్నారు. శుక్రవారం ఏలూరి లక్ష్మీ   ్మనారాయణ భవన్ లో సిపిఎం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో గిరిజన రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. పార్టీ ప్రవల్యాన్ని విస్తరించడానికి ఎన్నికల్లో సిపిఎం మెజార్టీ స్థానాల నుండి పోటీకి దిగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో రిజర్వేషన్లు ఇతరులకు కల్పించడం పట్ల పునరా లోచించాలన్నారు. బీసీ రిజర్వేషన్ల పట్టా స్పష్టమైన సమాధానం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్లనే ఎన్నికలు వాయిదా పడ్డాయి అన్నారు. మండలంలోని మెజార్టీ ఎంపీటీసీ స్థానాల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులు బరిలో నిలుస్తారన్నారు. బీసీ రిజర్వేషన్ల పట్ల స్పష్టమైన సమాధానం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్లనే ఎన్నికలు వాయిదా పడ్డాయి అన్నారు. మండలంలోని మెజార్టీ ఎంపీటీసీ స్థానాల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులు బరిలో నిలుస్తారన్నారు. లౌకిక వాద పార్టీలను కలుపుకొని పోతామన్నారు. నీతి, నిజాయితీ గల అభ్యర్థులకే ఓటర్లు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, నాయకులు మన్నె మోహన్ రావు సుల్తానా, మదారపు, వెంకటేశ్వర్లు,లక్షీ   ్మ ,సంధ్య ,వెంకటమ్మ

# కొనసాగుతున్న డైలీ వెజ్ కార్మికుల నిరవేదిక సమ్మె

**ఇల్లందు రూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**



హాస్టల్ డైలీ కార్మికుల నిరవధిక సమ్మె 29 రోజుకు చేరింది. శుక్రవారం మండల పరిధిలోని రోంపేడు, చేన్నంగుల గడ్డ, బొజ్జాయిగూడెం, 15 నెంబర్ బస్తీ, కొరగుట్ట ప్రాంతాల్లో సమ్మె శిబిరాలును సిఐటి నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్లో పనిచేస్తున్న డైలీ కార్మికులను పరిష్కరించడంలో తాత్సరం వహిస్తుందన్నారు. అవుట్సోర్సింగ్ వర్కర్లతో వెట్టి చాకిరి చేయించుకుంటూ వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు కృషి చేయడంలో ప్రభుత్వం నిరక్ష   ్యం చేస్తుందన్నారు. 29 రోజులుగా నిరవేదిక సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తుందని వెంటనే ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ డైలీ వేస్ ఔట్సోర్సింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు రామ కళ, లక్ష ్మయ్య ,లక్షీ   ్మనారాయణ, పద్మ ,స్వరూప, రమణ, రఘు బాబు, సుబ్రహ్మణ్యం ,విజయ ,భారతి తదితరులు పాల్గొన్నారు

# అనతి కాలంలోనే ఎంతో ప్రగతిని సాధించాం

**- బొమ్మనపల్లి ఏఈ బుజ్జి కన్నయ్య**

**టేకులపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**

టేకులపల్లి విద్యుత్ శాఖను డిసెంబర్ 2022 లో రెండు సెక్షన్లుగా మార్చడం జరిగింది.ఒకటి టేకులపల్లి, బొమ్మనపల్లి సెక్షన్స్.డిసెంబర్ 2022లో బొమ్మనపల్లి సెక్షన్ కు కొత్త ఏఈ పిండిపోలు బుజ్జి కన్నయ్య విధి నిర్వహణలో చేరిన రోజు నుండి బొమ్మనపల్లి సెక్షన్ లో విద్యుత్ వెలుగుల కోసం పగలు రాత్రి కష్టపడి నేడు పెద్ద , చిన్న పరిశ్రమలు గిరిజనులు స్థాపించుకునే దశలో విద్యుత్ని 24/7 అందుబాటులోకి తెచ్చినారు.11 కె.వి ఫీడర్స్ అయినా ముత్యాలంపాడు, సులానగర్ సిస్టం స్ట్రెంతనింగ్ లో భాగంగా 11 కెవి లైన్ / ఎల్ టి లైన్స్ మరమ్మత్తులు చేసి వ్యవసాయ రైతులకు మేలు చేసినారు. కొత్త లైన్స్ వేసి రైతుల నుండి మన్నానలు పొందినారు.బొమ్మనపల్లి సబ్ స్టేషన్, కోయగూడెం సబ్ స్టేషన్ లో అదనపు పి టి ఆర్ ( పవర్ ట్రాన్స్ఫార్మర్) ని ఒకటి 5 ఎం వి ఏ,3.15 ఎం వి ఏ ఏర్పాటు చేసి లోవల్టేజ్ సమస్యను తీర్చడం జరిగింది. కెపాసిటర్ బ్యాంక్స్ 2 ఎం వి ఏ ఆర్ అదనంగా ఏర్పాటు చేయడం జరిగినది. 33 కెవి టేకులపల్లి ఫీడర్ ఒకటి మాత్రమే ఉన్నది. దీనివలన లోవోల్టేజ్ ఎల్ ఆర్( లోడు రిలీఫ్ ) విద్యుత్ సమస్యలు ఉండేవి. పైన తెలిపిన సమస్యను కొత్త 33 కెవి లైన్ ని 132 కేవ్ ఆర్ టి ఎస్ ఎస్ కొత్తగూడెం నుండి 33 కెవి బొమ్మనపల్లి ఫీడర్ ద్వారా అధిగమించి రైతులు గృహ వినియోగదారుల నుంచి మనన్నలు పొందినారు.ముత్యాలంపాడు నుండి స్టేషన్ తడకలపూడి వరకు విద్యుత్ సరఫరా 33 కెవి టేకులపల్లి సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా అవుతున్నది.లోవోల్టేజీ సమస్యను అధిగమించాలి అనే ఉద్దేశంతో రైతులకు 24/7 విద్యుత్ సరఫరా ఉండాలి అనే ఉద్దేశంతో 33 / 11 కేవీ ముత్యాలంపాడు నూతన సబ్ స్టేషన్ మంజూరు చేయించడం జరిగినది,పనులు జరుగుతున్నాయి. 33/ 11 కె.వి కోయగూడెం సబ్ స్టేషన్ను ఆల్టర్నేట్ 33 కెవి లైన్ బోడు నుండి లైన్ ఎరెక్షన్ వర్క్ ప్రస్తుతం జరుగుతున్నది. దీనివలన 24/7 కోయగూడెం సబ్ స్టేషన్ కు విద్యుత్ ఉంటుంది.33/11 లైన్ తితీ స్విచేస్ ను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ లైన్ ఏ బి స్పీచెస్ ద్వారా బ్రేక్డౌన్స్ను తొందరగా రెక్టిఫై చేసి విద్యుత్ ఇవ్వడం జరుగుతుంది.బొమ్మనపల్లి సెక్షన్ ఏర్పాటు అయిన దగ్గర నుండి త్రీఫేస్ ట్రాన్స్ఫార్మర్స్ నియంత్రికలు 100కు పైగా రైతులకు ఏర్పాటు చేసి 200కు పైగా నూతన వ్యవసాయ కనెక్షన్స్ ఇవ్వడం జరిగినది.బొమ్మనపల్లి సెక్షన్ ఏర్పాటు అయిన దగ్గర నుండి సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్స్ నియంత్రికలు తక్కువ సంఖ్యలు ఉండటం సాయంత్రం అయితే చాలు ఫ్యూస్ లు పోవడం కరెంటు పోవడం జరిగేది.నూతన 45 నంబర్స్ 25 కెవిఏ సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేసి ఎక్కడ ట్రాన్స్ఫార్మర్ ఫ్యూజు పోకుండా జాగ్రత్తలు తీసుకుంటూ 24/7 విద్యుత్ సరఫరా చేస్తూ గృహ వినియోగదారులకు మన్ననలు పొందుతున్నారు.బొమ్మనపల్లి విద్యుత్ శాఖ ఏర్పాటు అయిన దగ్గర నుండి నేటి వరకు 250 ఎన్వోస్ పైన ఎస్టిమేట్స్ వేయడం జరిగినది. అందులో 180 ఎస్టిమేట్స్ పనులు జరుగుతున్నాయి.120 ఎస్టిమేట్స్ పనులు మొత్తం అయిపోయినవి.విద్యుత్ గృహ వినియోగదారులు, వ్యవసాయ రైతులు సకాలంలో పనులు జరుగుతున్న తీరును చూసి ఆనందం వ్యక్తం చేసినారు. బొమ్మనపల్లి విద్యుత్ శాఖలో సబ్ ఇంజనీర్ పోస్ట్ లేదు ఉన్న ఏఈ బుజ్జి కన్నయ్య రెండు పనులు ఏకకాలంలో చేస్తూ బొమ్మనపల్లి సెక్షన్ ను అన్ని రకాల సమస్యలైన లోవోల్టేజీ,33 కెవి ఆల్టర్నేట్ లైన్స్,33 కెవి ఏబి స్విచ్చేస్ లైన్,11 కెవి ఏ బి స్విచెస్,నూతన పవర్ ట్రాన్స్ఫర్మర్స్,నూతన సింగల్ ఫేస్,త్రి ఫేస్ ట్రాన్స్ఫర్మర్స్ అన్ని అధిగమిస్తూ బొమ్మనపల్లి సెక్షన్లో 24/7 వెలుగులు నింపుతూ నేడు పరిశ్రమలను గిరిజనలు ఏర్పాటు చేసుకోవడానికి 24/7 విద్యుత్ను అందుబాటులోకి తెస్తున్న ఏఈ బుజ్జి కన్నయ్యకు గృహ, వ్యవసాయ రైతులు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.గత నాలుగు నెలల నుండి భారీ వర్షాలు తుఫానులు కు పోల్స్ విరిగిపోవడం పిడుగులు పడి చెట్లు ట్రాన్స్ఫర్మెన్స్ ఎన్నో కాలిపోవడం జరిగింది.సిబ్బంది సకాలంలో పనిచేసి కాలిపోయిన ట్రాన్స్ఫర్మర్స్ ను వెంటనే ఏర్పాటు చేయడం అధిక వర్షం, పిడుగులు పడి ట్రాన్స్ఫర్మర్స్ కాలిపోయిన 24/7 పనిచేసీ విద్యుత్ ను ఇచ్చి వినియోగదారుల మనన్నలను పొందినారు.గృహ వినియోగదారులు, రైతులు బొమ్మనపల్లి విద్యుత్ శాఖ పనితీరుతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏ ఈ బుజ్జి కన్నయ్య విధి నిర్వహణలో వినియోదారులతో ఒక కుటుంబ సభ్యుడి వలె ఉండటం వలన వినియోగదారులు ఏఈ బుజ్జి కన్నయ్యకు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ వినియోగదారులు అన్ని విధాలుగా విద్యుత్ సిబ్బందికి సహకరించుచున్నారు వారికి ఏ ఈ బొమ్మనపల్లి శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు .




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# జి.ఒ 64 అమలు నిలిపివేయాలి

**- తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి ప్రశాంత్ డిమాండ్**

**టేకులపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**



టేకులపల్లి మండల పరిధిలో గంగారం ఆశ్రమ పాఠశాల వర్కర్లు చేస్తున్న రిలే దీక్ష 29వ రోజు చేరుకున్న సందర్భంగాతెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి ప్రశాంత్ సంపూర్ణ మద్దతు తెలిపి, మాట్లాడుతూ.. వర్కర్లకు ఇప్పుడు చెల్లిస్తున్న విదంగానే జిల్లా కలెక్టర్ కనీస వేతనాల సర్క్యులర్ (గెజిట్) ప్రకారం యధావిధిగా వేతనాలు చెల్లించాలి, గతంలో బి ఆర్ యస్ ప్రభుత్వం కాలంలో 2021 జూన్ 15 న ఆర్థిక శాఖ విడుదల చేసిన జి.ఒ 64 ను అమలు చేయాలని మోఖిక ఆదేశాలు జారీ చేసారని, దీని ఫలితంగా వర్కర్ల వేతనాలు బాగా తగ్గుతున్నాయి,జి.ఓ.64 నిలిపివేయాలని . అదేవిధంగా 212 జి.ఒ ను సవరించి 2014 నాటికి 5 సంవత్సరాల సర్వీస్ వున్న వారందరిని పర్మి నెంట్ చేస్తూ, మిగిలిన వర్కర్లకి టైంస్కేల్ ఇవ్వాలి జీఓ నెం.64తో భారీగా వేతనాలు తగ్గిపోయి కార్మికుల జీవితాలు బారంగా మారాయి .పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచవలసిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా 2021లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓ నెం.64ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయటం వలన కార్మికుల వేతనాలు నెలకు రూ4 వేల నుండి 16 వేలవరకు తగ్గుతున్నాయి,ఈ పద్ధతి సరి కాదు,ఔట్సోర్సింగ్ విదానం రద్దు ,పెండింగ్ వేతనాలు చెల్లించుటకు ట్రేజరీలకు తగు ఆదేశాలు ఇవ్వాలి గత సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలి,కొత్త మెనూ వల్ల పెరిగిన పనిభారానికి అనుకుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలి,పూర్తికాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తివేతనాలుచెల్లించాలి,మరణించిన కార్మికుల కుటుంబసభ్యులను డైలీవేజ్ వర్కర్లుగా నియమించాలి,విధ్యార్థులతో పాటు కార్మికులకు కూడా 2 జతల యూనిఫాం,ఐడి కార్డులు ,12 నెలలకు వేతనాలు (దసరా సెలవులు, సంక్రాంతి, వేసవి సెలవెలకు కూడా) చెల్లించాలి,10 లక్షల ప్రమాద భీమా కల్పించాలి,రిటైర్మెంట్ బెన్ఫిట్ రూ5 లక్షలు ఇవ్వాలని,మట్టి ఖర్చులకు రూ50 వేలు,వేతనంతోకూడిన వారాంతపు సెలవులు అమలు చేయాలని కొరారు.సెప్టెంబర్ 12 నుండి ప్రారంభం అయిన నిరవధిక సమ్మె లో 29 రోజులుగా ద్వాలీ,సీతమ్మ,బిజ్జ లక్ష ్మయ్యా, కోరం.సమ్మక్క, కంగల సరిత, జోగ ముత్తమ్మ తదితరులు దీక్ష లో కొనసాగుతున్నారు.

# అండర్ 14 కోకో క్రీడకు ఎంపికైన విద్యార్థిని

**ఇల్లందు రూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**



ఉమ్మడి ఖమ్మం జిల్లా పాఠశాలల క్రీడా స్థాయి అండర్ 14 ఖో ఖో విద్యార్థిని ఎంపికైంది. మండల పరిధిలోని కుమారారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినిలు బూరుగడ్డ పవిత్ర, బోడ ఐశ్వర్యాలు భద్రాద్రి జోన్, ఇల్లందు జోన్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ.. జిల్లాస్థాయి పాఠశాలలు అండర్ 14 ఖో ఖో విభాగంలో భద్రాద్రి, ఇల్లందు జోన్ల మధ్య జరిగిన రసవత్తరమైన ఫైనల్ మ్యాచ్ లో కొమరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ప్రతిభ కనబరిచారు అన్నారు. వీరిలో బూరుగడ్డ పవిత్ర, ఉమ్మడి ఖమ్మం జిల్లా పాఠశాల స్థాయి అండర్ 14 ఖో ఖో విభాగానికి ఎంపిక అయిందన్నారు. ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్నానన్నారు. అభినందించిన వారే ఉపాధ్యాయులు రాంబాబు, సిబ్బంది, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# మాస్ క్లైన్, ప్రజాస్వామిక వాదులను గెలిపించాలి

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:*

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ ఎంఎల్ మాస్క్లైన్,ప్రజాస్వామిక వాదులను గెలిపించాలని సిపిఎంఎల్ మాస్ క్లైన్ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు కెచ్చల రంగారెడ్డి పిలుపునిచ్చారు. మండలపరిధిలోని కావడిగుండ్ల గ్రామంలో వాసం బుచ్చిరాజు అధ్యక్షతన జరిగిన ఈ సభలోవారు మాట్లాడుతూ గెలిచిన తర్వాత ఎవరు ఏ పార్టీలో ఉంటారో కూడా తెలవదనిఇలాంటి ఊసరవెల్లిలాగా పార్టీలు



మారేటి పాలక పార్టీలకు, నాయకులకు బుద్ధిచెప్పాలని రాష్ట్రంలో జరగబోతున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో మరొకసారికాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు రాష్ట్ర ప్రజలను మోసం చేయటానికి ముందుకువస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిపార్టీలు అధికారంలోకి రావడం కోసం ఈ స్థానిక సంస్థ ఎన్నికలలో పోటీపడుతున్నారని అన్నారు. నిత్యం ప్రజల కోసం నిలబడి పని చేస్తూ ప్రజా సమస్యలకోసం ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఐ యంఎల్ మాస్ క్లైన్ ప్రజాపంథాపార్టీల అభ్యర్థులను గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోసిపిఐ యంఎల్ మాస్ క్లైన్ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్,జిల్లా నాయకుడు కంగాల కల్లయ్య, బాడిస లక్ష్మణరావు, కంగాల భూలక్ష్మి, గొంది లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో సత్తా చాటిన భవ్య శ్రీలక్ష్మి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

*అశ్వారావుపేట రూరల్ అక్టోబర్ 10 ప్రభాతవార్త*



రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని సఫిలిగూడ డి ఏ వి స్కూల్ క్రీడా మైదానంలో డి ఏ వి నేషనల్ స్పోర్ట్స్ శుక్రవారం నిర్వహించిన చెస్ పోటీలలో అశ్వారావుపేటకు చెందిన 9 వ తరగతి విద్యార్థిని కేశిబోయిన భవ్య శ్రీలక్ష్మి రాష్ట్రస్థాయిలో సత్తా చాటి నేషనల్ కు సెలెక్ట్ అయింది. ఈ సందర్భంగా డి ఏవి స్కూల్స్ ప్రిన్సిపల్ సాయి శ్రీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న సుమారు రెండు వేల స్కూల్స్ ప్రతి సంవత్సరం కూడా గేమ్స్ నిర్వహిస్తాయి ఇవి మొదటిగా జోనల్ స్థాయిలో పాల్వంచలో జరిగిన టోర్నీల్లో సుమారు 12 స్కూల్స్ పాల్గొనగా చెస్ పోటీలలో సత్తుపల్లి డిఏవి నుండి నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఆంధ్ర తెలంగాణ కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుండి 20 స్కూల్స్ పాల్గొనగా సత్తుపల్లి డిఏవి నుండి నేషనల్ స్థాయికి ముగ్గురు విద్యార్థులు సెలెక్ట్ కాబడ్డారని. వీరిలో కేశిబోయిన లక్ష్మి, మొదటి స్థానంలో నిలవగా రెండు మూడు స్థానాలలో యు సంగ్వి, దీప్తి విద్యార్థులు ఉన్నారు. నేషనల్ కు సెలెక్ట్ అయిన విద్యార్థులు వచ్చే నెలలో ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటార నీ.వీరికి కేశిబోయిన భవ్య శ్రీలక్ష్మి కెప్టెన్గా వ్యవహరిస్తారని ఆమె తెలిపారు.

## దివ్యాంగులకు రెడ్డీస్ ఫౌండేషన్ చేయూత



*కొండమల్లేపల్లి,10అక్టోబర్,ప్రభాతవార్త:*

స్వయం ఉపాధికల్పక కొరకు డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ మండల పరిధిలోని వికలాంగులకు సహాయం చేసి,జీవితంలో స్థిరపడటానికి చేయూతనందించడానికి మండల కేంద్రంలోని సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో వారు తీసుకున్న యూనిట్లపై అవగాహన కల్పించారు.దివ్యాంగులు ఎవరిపై ఆధారపడకుండా స్వయంగా తమ వ్యాపారాలను తామే చేసుకునేవిదంగా చేయూత ఇస్తున్నట్లు ఫౌండేషన్‌వారు పేర్కొన్నారు.ఒక్కో అభ్యర్థికి కుట్టు మిషన్,పిండి మిల్లు,తదితర యూనిట్లను అందించామని వారు తెలిపారు.దివ్యాంగులు తమ సొంత వ్యాపారంపై అభివృద్ధి చెందాలనే ఆలోచనతో డార్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శిక్షణ పూర్తిచేసుకున్న దివ్యాంగ అభ్యర్థులకు బెనిఫిట్ అయిన 14మందికి యూనిట్ గ్రాంట్ పత్రాలు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ డైరెక్టర్ పిఎస్.శ్రీనివాస్,ఫౌండేషన్ టెరిటరీ హెచ్.సాయితేజ, దేవరకొండ క్లస్టర్ కోఆర్డినేటర్ వినయక్ కుమార్,నల్లగొండ క్లస్టర్ కోఆర్డినేటర్ మణికంఠ,దివ్యాంగులు,తదితరులు పాల్గొన్నారు.

## 15 లక్షల చెక్కు అందజేత



*దమ్మపేట రూరల్ అక్టోబర్ 10 ప్రభాత వార్త*

:మండల పరిధిలో నాచారం గ్రామానికి చెందిన తన్నీరు నాగమణి ప్రమాదవశాత్తు పాముకాటుకు గురై మృతి చెందింది. తపాలా శాఖలో తన్నీరు నాగమణి నివాబుబ రూ : 755/ ప్రమాద బీమా పాలసీని చేసింది. ప్రమాదవశాత్తు తన్నీరు నాగమణి మృతి చెందడంతో నివాబుబ ఇన్సూరెన్స్ పాలసీ రూ : 15 లక్షలు మంజూరయ్యాయి. ఆ చెక్కును శుక్రవారం ఖమ్మం డివిజన్ పోస్టల్ సూపర్డెంట్ వీరభద్ర స్వామి నాగమణి (నామిని) భర్త లక్ష్మయ్యకు 15 లక్షల రూపాయలు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ అమీదా భాను,ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ మేనేజర్ రాజేష్, పాల్వంచ మెయిల్ వరుసల్ దుర్గాప్రసాద్, స్థానిక పోస్టల్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి సంతోష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వాసవీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు



*కొండమల్లేపల్లి,10అక్టోబర్,ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లిలో సాగర్‌రోడ్డులో గల వాసవీమాత ఆలయంలో ఆలయ కమిటీ,గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా హరిద్వార్ శాంతి కుంజ్‌నుంచి వచ్చిన శక్తి కలశానికి భక్తులు ఘన స్వాగతం పలికారు.అనంతరం నిర్వహించిన గాయత్రి యజ్ఞంలో పాల్గొన్నారు.పూజ అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి కర్నాటి శ్రీనివాస్,తేరటిపలనఇల బుచ్చిరాములు,సోమ జగన్‌మోహన్,గాయత్రి పరివార్ సభ్యులు చంద్రమౌళి,దాచేపల్లి వెంకటేశ్వర్లు,చిత్తరంజన్‌రెడ్డి,యాద వరలక్ష్మి,అజిత, దుండిగళ్ల మాధవి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ఆకస్మిక తనిఖీ

*చింతపల్లి,10అక్టోబర్,ప్రభాతవార్త:*

చింతపల్లి విటినగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో గర్భిణి స్త్రీల వివరాలు,హై రిస్క్ కేసుల డేటా,ఫీవర్ సర్వే,తదితర రకార్డులను ఆయన పరిశీలించారు. వార్డులో చికిత్స పొందుతున్న రోగులను వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.డెంగ్యూ,ఆర్‌డిటి కిట్లనిల్వలను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని అన్నారు.విధులపట్ల నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.కళ్యాణ్ చక్రవర్తి, డా.వంశికృష్ణ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




## దమ్మపేటలో పర్యటించిన ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ శుక్రవారం మండలకేంద్రం దమ్మపేటలో పర్యటించారు. ముందుగా



దమ్మపేట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి ఉదయం ప్రార్థనలో పాల్గొనివిద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం సత్తుపల్లి ప్రముఖ చిన్నపిల్లలవైద్యులు డాక్టర్ సురేష్, రామాలచే నూతనంగా ఏర్పాటు చేయబడిన గాయత్రిహాస్పిటల్‌ను ఎమ్మెల్యే జారె ప్రారంభించారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం ప్రజలకుఎంతో మేలు చేస్తుందని ఈ ప్రాంతంలో మెరుగైన వైద్యం అందించి పేద ప్రజలకుఅండగా నిలవాలని యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నోట్ పుస్తకాలు పంపిణీ



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట వాసవిక్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని బీసీ కాలనీ ఎంపిపిఎస్ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీచేశారు. వాసవిక్లబ్ ఐపిసి అత్తులూరి పురుషోత్తమరావు మాస్టారుపర్యవేక్షణలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి సమక్షం లో విద్యార్థినీవిద్యార్థులకు 100 నోటు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ప్రెసిడెంట్ సత్యవరపు బాలగంగాధర్, రీజనల్ చైర్మన్ బోగవల్లిరాంబాబు, జల్లిపల్లి దేవరాజ్, శీమకుర్తి సుబ్బారావు, ప్రభాకర్, కాంప్లెక్స్ హెచ్ఎం హరిత, ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*దమ్మపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త:*

నేడు అనగా శనివారం దమ్మపేట మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయంకలుగుతుందని విద్యుత్‌శాఖ అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.మల్కారం 33/11కెవి సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల నేపథ్యంలో మల్కారం సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయ 9గంటల నుండి మద్యాహ్నం 1 గంట వరకూ విద్యుత్ సరఫరానిలిపివేయడం జరుగుతుందని కావున రైతులు సహకరించాలని కోరారు.

# బాబోయ్ రోడ్డు నిండా గుంతలు మా బాధ ఎవరికి చెప్పుకోవాలి

## పట్టించుకోని అధికారులు రాజకీయ నాయకులు..

**వైరా రూరల్ అక్టోబర్ 10 (ప్రభాత వార్త):** వైరా మండల పరిధిలో చుట్టుపక్కల గ్రామాలకు వెళ్ళు రహదారులు గుంతలు మయమైన రోడ్లతో వాహనదారులు నరకాన్ని అనుభవిస్తున్నారు.వైరా నుంచి ప్రధాన రహదారి తాటిపూడి,రెబ్బవరం, గొల్లపూడి గ్రామాల వద్ద లోతుగా గుంతలు ఏర్పడ్డాయి. గుంతలు పడిన రోడ్డు మీదుగా ప్రయాణం చేయడానికి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.వందలాది వాహనదారులు ఈ రహదారుల వెంబడి నిత్యం అష్టకష్టాలు పడుతూ ప్రయాణం



సాగిస్తున్నారు.రాత్రి వేళలో ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. అధ్వానమైన రోడ్లపై ప్రయాణిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.చాలాచోట్ల దారులు అస్తవ్యస్తంగా మారాయి. ఎక్కడ పడితే అక్కడ గుంతలు పడినా పట్టించుకునే వారి కరువయ్యారు.దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్న పాటి చినుకు పడితే చెరువులను తలపిస్తున్నాయి. అలాంటిది భారీ వర్షం పడిందంటే ఇక సముద్రాన్ని తలపించేలా ఉంటోంది అని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాత్రి వేళల్లో ఈ రోడ్డులో ప్రయాణించడం సాహసమే వాహనదారులు,గ్రామస్తులు మా బాధ ఎవరికి చెప్పుకోలేక పోతున్నామని వాపోతున్నారు.సంబంధిత అదికారులు స్పందించి రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని వాహనదారులు,ప్రజలు కోరుతున్నారు..




## రైళ్ళను పునరుద్ధరించాలనిడి.ఆర్.ఎం కు వినతి.



**కారేపల్లి: అక్టోబర్ 10 (ప్రభాతవార్త)** డోర్నకల్ కొత్తగూడెం రైల్వే మార్గంలో గతంలో తిరిగిన రైళ్లను నడపాలనికరోనా సమయంలో రద్దుచేసిన రైళ్లలో ఇంకా రెండు రైళ్ళను నేటికీ పునరుద్ధరించలేదని, ఆ రైళ్లను పునరుద్ధరించాలని కోరుతూ సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి డి.ఆర్.ఎం గోపాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు.కారేపల్లి రైల్వే స్టేషన్ ను శుక్రవారం రైల్వే శాఖకు చెందిన డిఆర్ఎం గోపాలకృష్ణ పరిశీలించారు.ఈ సందర్భంగా కరోనా సమయంలో డోర్నకల్ భద్రాచలం రోడ్, మణుగూరు కాజీపేట జంక్షన్ ప్యాసింజర్ రైళ్లను నేటికీ పునరుద్ధరించలేదని ఆ రైళ్లను పునరుద్దరించాలని,అలాగే డోర్నకల్ భద్రాచలం రోడ్డు మధ్యలో నడుస్తున్న రైళ్లకు ఈ రైలు మార్గంలో ఉన్న అన్ని స్టేషన్లలో హాల్టింగ్ కల్పించాలని కోరుతూ డి.ఆర్.ఎంకు సురేందర్ రెడ్డి వినతిపత్రం ఇచ్చారు ఈ ప్రాంతంలో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్న రైళ్లను నిలిపివేయడం విచారకరమన్నారు పలుమార్లు రైల్వే అధికారులకు విజ్ఞాపన పత్రాలు అందజేసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఇబ్బందికరంగా మారిందన్నారు. ఇప్పటికైనా అధికారులు రైల్వే శాఖ అధికారులు నిలిపిపోయిన రైళ్లను తిరిగి ఈ మార్గంలో నడిచేలా చూడాలని డిఆర్ఎం ను కోరారు.ఈ కార్యక్రమంలో సురేందర్ మనియార్, తురక నారాయణ, బిచ్యా నాయక్, తోగర శ్రీను పాల్గొన్నారు.

## నూతన ఎస్సై శ్రీకాంత్ ను కలిసిన టిడిపి బృందం



**కామేపల్లి, అక్టోబర్ 10 (ప్రభాతవార్త):** కామేపల్లి పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పోలిశెట్టి శ్రీకాంత్ ను మండల టిడిపి అధ్యక్షులు పుచ్చకాయల సత్యనారాయణ ఆధ్వర్యం లో మండల కమిటీ సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.సందర్భం గా శాలువా కప్పి సన్మానించారు.పుష్ప గు చ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షు లు పుచ్చకాయల సత్యనారాయణ తో పాటు మాజీ సర్పంచ్ అజ్మీర హరినాయక్, మండల నాయకులు వెగ్గలం సత్యనారా యణ,కొమ్మినేని సత్యనారాయణ,పుచ్చకా యల రామకృష్ణ,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## తల్లులు సంపూర్ణ ఆరోగ్యానికి పోషకాహారం దోహదం

**కామేపల్లి, అక్టోబర్ 10 (ప్రభాతవార్త :**



కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామం లో 1,2 అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మాసం కార్యక్రమం ఐసీడీఎస్ ఆధ్వర్యం లో శుక్రవారం నిర్వహించారు.ఈ సంద ర్భంగా పోషకాహారం పై ఎగ్జిబిషన్ నిర్వ హించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోషకాహారం పై గర్భిణీల ఆహారం,పుట్టి న దగ్గరనుంచి మూడు సంవత్సరాల పిల్లల ఆహారము,ఆరోగ్యం పై తల్లులకుగోవింద్రాల సర్కిల్ సూపర్వైజర్ ఎస్.లలితమ్మ వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం టి.పవ న్,ఉపాధ్యాయులు జె.దేవ్ సింగ్,శ్రీనివా స్,అంగన్వాడీ టీచర్లు జమున,బుజ్జి,తల్లులు పాల్గొన్నారు

# రూ. 20ల బీమాతో రూ. 2 లక్షల సాయం

**ఆ కూలీలకు కొండంత అండ.**
**పీ ఎం ఎస్ బీ వై పేరుతో కొత్త పథకం**
**18 నుంచి 70 ఏళ్ల లోపు వారికి అవకాశం.100 శాతం కూలీలు ఈ బీమా పథకానికి అర్హులే.**

**ఏన్కూరు,అక్టోబర్ 10, (ప్రభాతవార్త :** ఉపాధి హామీ పథకం (మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం) ఫిబ్ర వరి 2, 2006న ప్రారంభమైంది. భారత పార్లమెంట్ వి చట్టాన్ని ఆగస్టు 2005లో ఆ మోదించింది. మరియు ఇది అమల్లోకి వచ్చింది. అక్టోబర్ 2, 2009న ఈ పథకం పే రును ఎన్ఆర్ఈజీఏ నుండి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథ కంగా మార్చారు.గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద కు టుంబాలకు ఆర్థిక భద్రత క ల్పించడం..వలసలను తగ్గించడం..మరియు గ్రామీణ మౌలిక సదుపాయాలను అ భివృద్ధి చేయడం..దీని కింద నైపుణ్యం అవసరం లేని పని చేయడానికి సిద్ధంగా ఉ న్న ప్రతి గ్రామీణ కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం వందరోజుల పని కల్పించబడుతుంది.ఈ పని ద్వారా వచ్చిన కూలీలకు జీ వనోపాధి మెరుగుపడు తుంది.రెక్కాడితే డొక్కాడని పేద కుటుంబాలకు మరో కొత్త పథకం అందుబాటులోకి వస్తోం ది.గ్రామీణ ప్రాంతాలలో వలసలు అరికట్టడమే ల క్ష్యంగా కేంద్ర ప్రభుత్వం మ హాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తుంది.పల్లె వా సులకు వ్యవసాయ పనులు లేని సమయంలో స్థానికంగా ఉపాధిని కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం.ఈ పథకంతో గ్రామీణ ప్రాంతాల లోని వారందరికీ ఉపాధి దొరుకుతుంది.సాధారణ రోజుల్లో వ్యవసాయ పనులకు వెళుతూ..మహాత్మా గాంధీ జాతీ య ఉపాధి హామీ పని పెట్టినప్పుడు ఆ పనులకు వె ళ్లడం వల్ల సంవత్సరం పొ డవునా పని దొరికినట్లు అవుతుంది.ఈ పనులకు వెళ్లిన కుటుంబం ఆ ఏడాది పను లకు సంబంధించి వేల రూపాయలను సంపాదిస్తుంది.అయితే దురదృష్టవశాత్తు ప ని ప్రదేశాలలో పనిచేసే ఎవరికైనా ప్రమాదం జరిగితే అక్క డే సాయం అందేది. కానీ ఆ సాయం బాధితులకు ఏమాత్రం సరిపోయేది కాదు.మ హాత్మా గాంధీ జాతీయ ఉ పాధి హామీ పథకం కూలీలకు..ప్రధానమంత్రి సురక్ష బీ మా యోజన(పీ ఎం ఎస్ బీ వై ) పథకాన్ని అమలు చేస్తున్నారు.ఈ పథకం ద్వారా వచ్చే పరిహారమే కాకుండా అ దనంగా పరిహారం అందనుంది.కేవలం 20 రూపాయ ల బీమాకే కూలీ మృతి చెంది న..శాశ్వత వైకల్యం పొందిన 2.లక్షల రూపాయల సా యం అందుతుందన్న విషయ ము గ్రామస్థాయిలో అందరికీ తెలిసేలా ప్రచారం చేయా లని కేంద్రం రాష్ట్రాలకు ఆదే శాలు ఇచ్చింది.ఈజీఎస్ తో పాటు పీఎం ఎస్ బీ వై ద్వా రా అంతే సహాయం కూలీల కు అదనంగా ప్రయోజనం తీసుకురానుంది.18 ఏళ్ల నుంచి..70 ఏళ్లలోపు ఉన్నవా రు ఉపాధి కూలీలు దరఖాస్తుకు ఇక్కడ అర్హులు. పోస్ట్ ఆఫీస్..ప్రభుత్వ రంగ బ్యాం కుల్లో ఖాతాలు ఉన్న కూలీలు రూ.20లు చెల్లించి ఈ పథకంలో నమోదు చేసుకో వాలి.అయితే ఈ పథకం పై



చాలా మంది కూలీలకు అవగాహన అనేది లేదు.కనీసం అ క్కడ ఫీల్డ్ అసిస్టెంట్ గా ఉండే వాళ్ళు కూడా ఈ విష యాన్ని కూలీలకు తెలియజే యడం లేదు.వచ్చే బీమా వాటా దనం తక్కువైన తెలి యక చాలామంది చెల్లించడం లేదు.దీంతో ఉపాధి హామీ సిబ్బంది అవగాహన కల్పి స్తూ భీమా ఇప్పుడిప్పుడే చే యిస్తున్నారు.అనుకోని సంఘటనలతో కూలీ మృతి చెందిన..శాశ్వత వైకల్యం పొం దిన 2.లక్షలు రూపాయలు సహాయం ఆ కుటుంబానికి అందుతుంది.అలాగే పాక్షి క వైకల్యం సంభవించిన లక్ష రూపాయలు పరిహార ము వారికి అంద నుంది.ఈ పథక ముతో ప్రమాదాలు జరిగిన సమయంలో కూలీల కు భరోసా అనేది దక్కుతుంది. ఆ ప్రమాదం మాత్రం కేవలం పని జరిగిన ప్రదేశంలో నే జరిగితేనే బీమాకు అర్హులుగా కేంద్రం ప్రకటించింది.ఈ ఏడాది కేంద్రం 12 లక్షల పని దినాలు కేటాయించింది.వాటి లో ఇప్పటికే 10 లక్షల పని దినాలు పూర్తయ్యా యి.కార్డులో లక్షలాదిమంది నమో దు అయినప్పటికీ 50 శాతం మాత్రమే జనాలు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఆర్థికంగా లబ్ధి పొందుతున్నారు.

## మా రహదారి మార్గాన్ని బాగు చేయరా? లింకు రహదారికి మోక్షం లేదా!



**కారేపల్లి అక్టోబర్ 10 (ప్రభాతవార్త** గ్రామాల మధ్య లింకు రహదారులు అధ్వానంగా మారిన ఇటు అధికారులు అటు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో నేడు ఒకటిన్నర కిలోమీటర్ల రహదారి మార్గం గుంటలమయమై వాహనదారులు రైతులు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వైనం ఇది మా రహదారి మార్గాన్ని బాగు చేయరా అని బాధిత గ్రామాల ప్రజలు తమ గోడు పట్టించుకోరా అని ప్రశ్నిస్తున్న తీరు ఇది! దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం గుట్ట కింద గుంపు గ్రామపంచాయతీ పరిధిలో గల గాజుల తండా గ్రామం నుండి ఉసిరికాయలపల్లి సీతారాంపురం బీటీ రహదారి మార్గం వరకు ఒకటిన్నర కిలోమీటర్ల మట్టి లింకు రహదారి మార్గం కలదు ప్రతినిత్యం ఈ రహదారి మార్గం ద్వారా రైతులు తమ పొలాలకు వెళ్లడంతోపాటు ఏజెన్సీ గ్రామాలకు వెళ్లేందుకు తక్కువ సమయం తీసుకుంటుంది అయితే ఈ రహదారి మార్గానికి ఎలాంటి మరమ్మత్తులు చేయకపోవడంతో ప్రస్తుతం లోతైన గుంటలు పడి ప్రయాణించడానికి వీలు లేకుండా ఉంది ఈ మార్గంలో రహదారి చుట్టూ తుమ్మ చెట్లు కొమ్మలు అల్లుకొని ప్రమాదకరంగా మారింది ఈ మార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్న నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడం లేదు పలుమార్లు ఈ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యేలు ఎంపీలకు వినతి పత్రాలు అందజేసిన ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని స్థానికులు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు మా రహదారి మార్గాన్ని బీటీ నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని బాధిత గ్రామాల ప్రజలు కోరుతున్నారు

# సాయిస్ఫూర్తి విద్యార్థులు పారిశ్రామిక సందర్శన

**సత్తుపల్లి అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గంగారం స్వయంప్రతి పత్తి కలిగిన సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్(ఈఈఈ) డిప్లొమా విద్యార్థినీ, విద్యార్థులు పారిశ్రామిక శిక్షణ కార్యక్రమంలో భాగంగా పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో గల అల్లూరి.సీతారామరాజు ఈస్ట్ గోదావరి జిల్లా మోతుగూడెం మండలంలో గల ప్రముఖ లోయర్ సీలేరు పవర్ ప్లాంట్ ను శుక్రవారం సందర్శించటం జరిగింది. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ డిప్లొమా విద్యార్థినీ,విద్యార్థులు తమ సబ్జెక్టులలో తెలివితేటలను, నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఇటువంటి పారిశ్రామిక సందర్శనలు ఎంతగానో అవసరమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి తెలిపారు. కళాశాల ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి కె.రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వృత్తిపరమైన ఇంజనీరింగ్ డిగ్రీని అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థుల కెరీర్ లో పారిశ్రామిక సందర్శనకు ప్రాముఖ్యత ఉంది. ఇది కళాశాల పాఠ్యాంశ్యాల్లో భాగంగాపరిగణించబడుతుందనిప్రధానంగా ఇంజనీరింగ్ కోర్సు లలో కనిపిస్తుంది. పారిశ్రామిక సందర్శన యొక్క లక్ష్యాలు విద్యార్థినీ, విద్యార్థులు కంపెనీల అంతర్గత పని గురించి అందించటం జరిగిందని వృత్తిపరమైన తెలివితేటలను సంపాదించడానికి టెస్ట్ బుక్ యొక్క పరిజ్ఞాన సరిపోదు మంచి లక్ష ్యంతో వెళ్లాలని విద్యార్థులకు పారిశ్రామిక సందర్శనలు ఆచరణాత్మక దృక్పథాన్ని అందిస్తాయని అన్నారు. ఉపాధి ద్వారా విద్యార్థులకు ఆచరణాత్మకంగా నేర్చుకునే అవకాశాన్ని అందిస్తుంది ఇది కళాశాలలో బోధించబడే సైదాంతిక జ్ఞానానికి ప్రస్తుత పారిశ్రామిక సందర్శనకు పరిశ్రమలతో సంభాషించడానిక పారిశ్రామిక వాతావరణ




గురించి మరింత అవగాహన చేసుకోవడానికి అద్భుతమైన అవకాశాన్ని అందిస్తాయి. తయారీసేవలు మార్కెటింగ్ వంటి వివిధ రంగాలలో విద్యార్థులకు క్రియాత్మక అవకాశాలను అందించే లక్ష ్యంతో విద్యార్థులకు పారిశ్రామిక సందర్శనలు కళాశాలలు ఏర్పాటు చేస్తాయి. పారిశ్రామిక సందర్శన బోధన యొక్క వ్యూహాత్మక పద్ధతుల్లో ఒకటిగా పరిగణించబడుతుంది దీని వెనుక ఉన్న ప్రధాన కారణం పని పద్ధతులు ఉపాధి పద్ధతుల ద్వారా ఆచరణాత్మకంగావిషయాలను తెలుసుకోవడానికి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి లోయర్ సీలేరు పవర్ ప్లాంట్ ను సందర్శించిన సందర్భంగా పవర్ ప్లాంట్ విలువను వివరిస్తూ భవిష్యత్తు తరాలకు పవర్ ను అందించాలంటే మనము జాగ్రత్తగా వాడుకొని భవిష్యత్ తరాలకు అందించగలిగితే అంతగా భవిష్యత్తు బాగుంటుందని చెప్పారు. పవర్ యొక్క విలువలను వాటిని శుద్ధి చేయటం భూగర్భ పవర్ ను పెంపొందించడం అనే అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ పారిశ్రామిక సందర్శన కార్యక్రమాన్ని విభాగాధిపతి ఆధ్వర్యంలో అధ్యాపకులు విద్యార్థులు విజయవంతంగా నిర్వహించారు. షేక్.సైదులు, కె.ప్రతిమ. యన్ జి వి.కృష్ణ పర్యవేక్షణలో నిర్వహించటం జరిగింది.

# మధ్యాహ్న భోజనం మహాసభను జయప్రదం చేయండి

**కల్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల మహాసభను జయప్రదం చేయాలని జిల్లా ఏఐటియుసి ఉపాధ్యక్షులు వేము రాంబాబు కార్మికులను కోరారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న కార్మికులకు మధ్యాహ్న భోజనం కార్మికుల కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి భవిష్యత్తు పోరాటాలను రూపు కల్పనకు నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవటానికి అక్టోబర్ 11వ తేదీ శనివారం జీఎన్ఆర్ ఫంక్షన్ హాల్ తల్లాడ లో ఈ మహాసభ జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజనం వర్కర్ యూనియన్ ఖమ్మం జిల్లా మహాసభ నిర్వహించ దల్చాం కార్మికుల



సమస్యల పరిష్కరించడానికి హక్కులు సాధించడానికి ఏఐటీయూసీ అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఐక్య పోరాటాలు చేయడానికి ఈ మహాసభ వేదిక కానుందని ఈ మహాసభకు కార్మికులందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు సత్యవతి, వెంకటలక్షి ్మ, అప్పమ్మ, అనసూర్య, పుల్లమ్మ పాల్గొన్నారు.

# నేటి సుపోషిత బాలికలే రేపటి శక్తిమంతమైన మహిళలు

**కల్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**

కల్లూరు లోని మార్కెట్ యార్డ్ ఆవరణలో శుక్రవారం పోషణ మాసం సందర్భంగా పోషణ్ అభియాన్ కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా పిల్లలకు అన్న అన్నప్రాసన పోషక విలువలు కలిగిన పోషకాహార ప్రదర్శన పలు రకాలైన వంటకాలను ఐ సి డి ఎస్ కల్లూరు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ప్రదర్శించారు. పోషకాహారంతో రాబోయే భవిష్యత్తులో బలమైన శక్తి కలిగిన మహిళలు గా సమాజంలో మెలగాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని నిర్మల జ్యోతి అన్నారు. .కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పలు రకాల వంటకాలను తయారుచేసి బలంగా ఉండాలంటే పోషకాలు కలిగిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని రాబోయే భవిష్యత్తులో ఎక్కువ ఆయుష్ కలిగి జీవించాలంటే తప్పనిసరిగా పోషక విలువ కలిగిన భోజనాన్ని తీసుకోవాలని ఆమె కోరారు. గత కొద్ది రోజుల నుంచి కల్లూరు,



తల్లాడ, పెనుబల్లి మండలాల పరిధిలోని గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల పరిధిలో తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రాజెక్టు కేంద్రంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా అన్నప్రాసన, అక్షరాభ్యాసం, పలు రకాల కలిగిన పోషక విలువలు వంటకాలు తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని జరిగింది .ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యవేక్షకులు సుజాత ,వెంకటమ్మ, భవాని, లతోపాటు అంగన్వాడి ఉపాధ్యాయులు ప్రభావతి వాణిశ్రీ ప్రేమా భాయి జ్యోతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారికి ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు.

# సీతారామ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ సర్వే పనులకు ఆటంకం

**- కొద్దిపాటి వ్యవసాయ భూముల్లోనే చేపడుతున్న**

**కాలువ సర్వే పనులకు రైతులు నిరాకరణ**

**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 10(ప్రభాతవార్త):**

సీతారామ ఎత్తిపోతల పథకంలో చేపట్టిన డిస్ట్రిబ్యూటరీ కాలువలు సర్వే పనులకు ఆటంకం శుక్రవారం ఏర్పడింది.సీతారామ పథకంలో ఎన్నో లక్షలు ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష ్యంతో ప్రభుత్వం తలపెట్టింది.ప్రధాన కాలువలకు అనుసంధానిస్తూ డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ ద్వారా పొలాలకు,చెరువులకు నీరు అందించేందుకు నిర్మాణ పనుల్లో భాగంగా చేపట్టిన సర్వే పనులకు స్థానిక రైతులు నిరాకరించారు.అన్నపురెడ్డిపల్లి మండలంలోని పెంట్లం,కంపగూడెం గ్రామాల్లో వ్యవసాయ భూములు మీదుగా కాలువ మార్కింగ్ చేస్తూ



ఏర్పాటుచేసిన జండా కర్రలను రైతులు గమనించి.సమాచారం ఇవ్వకుండా తమకున్న కొద్దిపాటి వ్యవసాయ భూముల్లోనే కాలువ తీయడం ఇష్టం లేదని.అధికారులకు అభ్యంతరం వ్యక్తం చేశారు.గతంలోనే గ్రామ సభ నిర్వహించి.కాలువల నిర్మాణం కు ఆమోదం పొందామని.అధికారులు తెలియజేశారు.రైతులు అభ్యంతరాల మేరకు ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో త్వరలోనే భూములు కోల్పోతున్న రైతులతో సమావేశం ఏర్పాటు చేస్తామని.ఇరిగేషన్ శాఖ జేఈ ఖాదర్,రెవెన్యూ శాఖ సర్వేయర్

# సత్తుపల్లి వార్త

# మా ఓట్లు చోరీ ఆపండి...

**- డాక్టర్ మట్ట ఆధ్వర్యంలో సంతకాల సేకరణ..**

**సత్తుపల్లి అక్టోబర్ 10 ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మా ఓట్లు చోరీ ఆపండి అనే నినాదం పిలుపుమేరకు క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. మా ఓట్ల దొంగతనాన్ని ఆపండి అంటూ సత్తుపల్లి నియోజకవర్గం నుండి సంతకాల సేకరణ చేసిభారత ఎన్నికల కమిషన్కు వినతి పత్రాలు కార్యక్రమం చేపట్టి మొదటి వినతిపత్రంపై రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సంతకాలు చేపట్టగా అనంతరం కాంగ్రెస్ నాయకులు పత్రాలపై సంతకాలు చేశారు. భారతదేశ పౌరులమైన ఓటరు జాబితా తారుమారు, హక్కును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సంతకాలు సేకరించిన వినతి పత్రాలను ప్రదేష్ కాంగ్రెస్ కమిటీ ద్వారా భారత ఎన్నికల కమిషన్కు అందే వరకు పోరాటం సాగిస్తామని ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానందు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పార్టీ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, దూదిపాల రాంబాబు, పింగళి శామ్యూల్ కమల్ పాషా, మానుకోట ప్రసాద్, సందీప్, కుమారి తదితరులు హాజరైనారు.

# సీజేఐ గవాయ దాడి ఘటన న్యాయ వ్యవస్థను దెబ్బతీసే కుట్ర

**- దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి**

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు**

**పెనుబల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**




భారత ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ పై న్యాయవాది జరిపిన దాడి ప్రజాస్వామ్య పునాదులపై జరిగిన దాడి అని, ఈ దాడిని భారతీయ సమాజం ముక్తకంఠంతో ఖండించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ పై న్యాయస్థానంలో జరిగిన దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షి ంచాలని న్యాయవ్యవస్థకు రక్షణ కల్పించాలని కోరారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేశ న్యాయవ్యవస్థకు ప్రతీకని ఆయనపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్య పునాదులపై దాడి చేయడమేనన్నారు. ఇటువంటి సంఘటనలు న్యాయవ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీస్తున్నాయన్నారు. ప్రభుత్వం తక్షణం దాడి వెనుక ఉన్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జరిగిన ఘటనపై బిజెపి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు చిట్టిమోదల కృష్ణ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బాలాజీ ,మండల కమిటీ సభ్యుడు తడికమళ్ళ చిరంజీవి, తాండ్ర రాజేశ్వరరావు, మల్లెల శీను తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా

*నేలకొండపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:*

పెన్షనర్ లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఆ సంఘం పాలేరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెన్షనర్ లు శుక్రవారం నేలకొండపల్లి లోని మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా ఆందోళన నిర్వహించారు. పెన్షనర్ ల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిరక్ష ్య వైఖరిని నిరసిస్తూ వారు నినాదాలు చేశారు. పెన్షనర్ ల బెనిఫిట్స్ తక్షణమే చెల్లించాలని, ప్రభుత్వ నిరక్ష ్య వైఖరి పట్ల వారు నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పాలేరు డివిజన్ కమిటీ అధ్యక్షుడు ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఉద్యోగ, పెన్షనర్ ల సమస్యల పట్ల ప్రభుత్వాలు తీవ్ర నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. దీర్ఘకాలికంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అనేకసార్లు ఆందోళనలు, ధర్నాలు, నిరసన ప్రదర్శనలు చేసి సంబంధిత అధికారులకు విన్నవించిన ఏమాత్రం పట్టించుకోకపోవడం



అత్యంత దారుణమన్నారు. 2024 మార్చి 31 తరువాత ఉద్యోగ విరమణ పొందిన వారికి అంతకు ముందు ఉద్యోగ విరమణ చేసిన వారిలో కొందరికి రావలసిన పెన్షనర్ ల బెనిఫిట్స్ నేటికీ చెల్లించకపోవడం ప్రభుత్వ నిరక్ష ్య వైఖరికి నిదర్శనమని ఆయన చెప్పారు. పెన్షనర్ ల బెనిఫిట్స్ కోసం నిత్యం ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న వారిలో కొందరి నుండి సంబంధిత ఆర్థిక శాఖ అధికారులు అక్రమ వసూళ్లతో అవినీతికి పాల్పడుతూ పనులు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయన్నారు. అధికారులకు తాయిలాలు సమర్పించుకునే స్తోమత లేని పెన్షనర్ లు తమకు బెనిఫిట్స్ రాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం నుండి ఉత్తర్వులు తెచ్చుకున్న వారందరిలో కొందరికి మాత్రమే బెనిఫిట్స్ అందిస్తూ మిగిలిన వారి పట్ల ప్రభుత్వం, అధికార యంత్రాంగం తీవ్ర నిరక్ష ్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్వాకం వలన బెనిఫిట్స్ అందని పెన్షనర్ లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగ, పెన్షనర్ సంఘాల జేఏసీకి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.700 కోట్లు నిధులు విడుదల ఆచరణలో ఏమాత్రం అమలు కావడం లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగ, పెన్షనర్ లకు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే సమస్యలు పరిష్కరించాలని, లేని యెడల రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. అనంతరం, పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక మండల తహసిల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లుకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పాలేరు డివిజన్ ప్రధాన కార్యదర్శి చిట్లా భాస్కర్ రెడ్డి, నాయకులు వల్లంచెట్ల భాస్కరరావు, మంకెనపల్లి నరసింహారావు, సిఐటియు నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## మానసిక ఆరోగ్యం పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి



*నేలకొండపల్లి అక్టోబర్ 10 ప్రభాతవార్త:*

విద్యార్థినీ, విద్యార్థులు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు శుక్రవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, కల్చరల్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ నెల 6వ తేదీ నుండి 10 వరకు జరుగుతున్న ప్రపంచ మెంటల్ హెల్త్ వారోత్సవాలలో భాగంగా కళాశాలలో మానసిక ఆరోగ్యం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నిర్వహణ, సానుకూల ఆలోచనా విధానం ప్రాముఖ్యత పై సూచనలు ఇస్తూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం, విద్యార్థుల మానసిక ఆరోగ్యం పై సామాజిక మాధ్యమాల ప్రభావం అనే అంశం పై వ్యాస రచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ జెడ్. మార్జియనా, ఇతర అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి భౌతికకాయం వద్ద ఉన్నం నివాళులు

*నేలకొండపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి గ్రామానికి చెందిన షేక్ .జావిద్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెలిసిన వెంటనే నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మృతుడు షేక్. జావిద్ భౌతిక కాయలను సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి వాజిద్, స్థానిక గ్రామ పంచాయతీ మాజీ వార్డు మెంబర్ లు కొండ కనకప్రసాద్, పగిడికత్తుల రాంబాబు, మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సోడేపొంగు ప్రశాంత్, పట్టణ యూత్ అధ్యక్షుడు పగిడికత్తుల శ్రీకాంత్, మండల బిఆర్ఎస్ నాయకుడు కమదన ప్రవీణ్, సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం, పగిడికత్తుల సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ అసలు గుట్టు బయటపడింది.

*తిరుమలాయపాలెం అక్టోబర్ 10 (ప్రభాత వార్త)*



బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ పార్టీ అసలు గుట్టు రట్టైందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న అన్నారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద వైఖరి మళ్లీ బహిర్గతమైందని, బీసీ రిజర్వేషన్ బిల్లుపై సరైన చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేయకుండా, రెండేళ్లుగా బీసీ వర్గాలను మోసం చేస్తూ నాటకాలు ఆడిందన్నారు. తమ అనుకూల వ్యక్తుల ద్వారా కోర్టులో కేసులు వేయించి, కావాలనే హైకోర్టు విచారణను వాయిదా వేయించి స్టే తెచ్చుకోవడం ద్వారా బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకుందని ,ఇది కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాల పట్ల ఎలాంటి నిజమైన నిబద్ధత లేకుండా కేవలం రాజకీయ లాభాల కోసమే వ్యవహరిస్తోందన్నదని మరోసారి రుజువైందన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా బీసీలకు నిజమైన న్యాయం చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని, ఈ అంశంలో బీసీ వర్గాల న్యాయమైన హక్కులను కాపాడేందుకు బిఆర్ఎస్ పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని తెలిపారు.

## ప్రయోగాలు, ప్రాజెక్టులు క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా మాత్రమే జ్ఞానం



*తిరుమలాయపాలెం అక్టోబర్ 10 (ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ప్రయోగశాలలో ప్రయోగాలు చేయడం ద్వారా అభ్యసనం అనే కృత్యానికి తగిన విధంగా సైన్సు ను అభ్యసిస్తున్నారని సైన్స్ ఉపాధ్యాయులు పెసర ప్రభాకర్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు తమ తరగతుల వారీగా ఉన్నటువంటి అన్ని రకాల ప్రయోగాలను చేస్తూ ఆయా అంశాలను నేర్చుకోవడం ద్వారా వారు ఆయా అంశాల పట్ల నిజజీవితంలో కూడా ఆయా అంశాలను అన్వయించుకొంటారని చెప్పారు. ఉదాహరణకు నిల్వ నీటిలో దోమలు పెరిగడం ద్వారా అనేకమైన వ్యాధులు వస్తాయి అనే అంశాన్ని ప్రత్యక్షంగా చూడడం ద్వారా, నేర్చుకోవడం వల్ల వారు నిజజీవితంలో కూడా అన్వయించుకొని తమ ఇంటి పరిసరాలలో నిల్వ నీరు ఉండకుండా చూసుకుంటారని, తద్వారా వ్యాధుల బారిన పడకుండా కాపాడుకుంటారని తెలిపారు. అదేవిధంగా పంట పొలాల పరిశీలన, నాట్లు వేయడం, కలుపులు తీయడం ఈ పనుల ప్రత్యక్ష పరిశీలన ద్వారా డిగ్నిటి ఆఫ్ లేబర్ ను తెలుసుకోవడం మరియు తాము రోజు తినే అన్నం రైతులు ఎంత కష్టపడితే వస్తుందో తెలుసుకోవడం ద్వారా ఎప్పుడు ఆహారాన్ని వృధా చేయరని, అన్ని పోషకాలతో కూడిన ఆహారాన్ని స్వీకరిస్తూ ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని, విద్యతోపాటువిద్యార్థులకు ప్రయోగాలు ప్రాజెక్టు పనుల వలన బడికి ఆకర్షితమై క్రమం తప్పకుండా రోజు పాఠశాలకు వస్తున్నారని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

*కూసుమంచి, అక్టోబర్ 10 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలోని పలు గ్రామాలలో శనివారం (నేడు) విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పాలేరు, కూసుమంచి ఏఈలో తావుర్యా, అశోక్ లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పాలేరు సబ్ స్టేషన్ పరిధిలో లైన్ మరమ్మతుల నేపథ్యంలో పాలేరు, నాయకన్ గూడెం, హట్యాతండ, వాల్యాతండ, మల్లాయిగూడెం, జుజ్జులరావుపేట, భోజ్యాతండ గ్రామాలలో ఎల్టీ లైన్, అగ్రికల్చర్ లైన్లలో మరమ్మతుల నేపథ్యంలో అంతరాయం ఉంటుందని ఏఈ బీ తావుర్యా తెలిపారు. అలాగే పోచారం సబ్ స్టేషన్ పరిధిలోని పోచారం, కిష్టాపురం గ్రామాలలో కూడా ఇంటి అవసరాలు, వ్యవసాయ వినియోగ లైన్ల మరమ్మతుల కారణంగా సరఫరా అంతరాయం ఉంటుందని కూసుమంచి ఏఈ అశోక్ తెలిపారు. వినియోగదారులు, రైతులు సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఉన్నం



*నేలకొండపల్లి అక్టోబర్ 10 ప్రభాతవార్త:*

కట్టుకాచారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకుడు కోటి శ్రీనివాసరావు మాతృయోగానికి గురయ్యారు. కోటి శ్రీనివాసరావు మాతృమూర్తి కోటి లక్ష్మమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెలిసిన వెంటనే నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు మృతురాలు కోటి లక్ష్మమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు షేక్. హుస్సేన్, మరికంటి రేణుబాబు, సామినేని వాసు, కామదన ప్రవీణ్, సిద్దయ్య, సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*నేలకొండపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:*

ఈనెల 11వ తేదీన కొత్తకొత్తూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు నేలకొండపల్లి విద్యుత్ శాఖ ఏఈ కే.రామారావు వెల్లడించారు. శుక్రవారం విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విద్యుత్ శాఖ ఏఈ కే.రామారావు మాట్లాడుతూ కొత్తకొత్తూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తులు, చెట్ల కొమ్మలు నరికివేయటం తదితర పనుల కారణంగా కరెంట్ సరఫరా నిలిపివేయనున్నట్లు చెప్పారు. దీని వలన కొత్తకొత్తూరు, నేలకొండపల్లి, తిరుమలాపురం, పైనంపల్లి, బోదులబండ, రామచంద్రాపురం, కోనాయిగూడెం గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగుతుందని చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

# సమాచార హక్కు చట్టం - ప్రజల హక్కుల పరిరక్షణకు శక్తివంతమైన సాధనం..

### అన్ని శాఖల సమగ్ర సమాచారం ఆన్లైన్లో పొందుపరచాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన పెంపొందించుకుని, దాని ద్వారా ప్రభుత్వ కార్యకలాపాలపై సమాచారం పొందడమే కాకుండా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వామ్యులవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు జిల్లా కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సమాచార హక్కు చట్టం ప్రజలకు శక్తినిచ్చే చట్టం అని అన్నారు. ఇది ప్రభుత్వ పారదర్శకతను పెంపొందించి, అధికార యంత్రాంగంలో జవాబుదారీతనాన్ని నెలకొల్పుతోందని తెలిపారు . ప్రజలు కోరిన సమాచారం సకాలంలో అందించడం ద్వారా పరిపాలనా విశ్వసనీయత మరింతగా పెరుగుతోంది అని,ప్రతి శాఖ అధికారులు ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు సేవ చేయాలి అని తెలిపారు. అన్ని శాఖల అధికారులు తమ శాఖల వారీగా నిర్వహిస్తున్న కార్యకలాపాలు, సేవలు, నిర్ణయాలు, సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఆన్లైన్‌లో జిల్లా అధికారిక వెబ్ సైట్ నందు పొందుపరిచే విధంగా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు సమాచారం కోసం దరఖాస్తు చేసుకునే ముందు, వారు కోరిన సమాచారం ఇప్పటికే అందుబాటులో ఉండేలా వ్యవస్థను బలోపేతం చేయాలి అన్నారు. ఇది పారదర్శక పరిపాలనకు దోహదం చేస్తుంద అని ఆయన పేర్కొన్నారు. ప్రతి కార్యాలయంలో పీఐఓ, ఎపీఐఓ, అప్పీలేట్ అథారిటీ నియమించి, ఆర్టీఐ దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలి. ప్రజల దరఖాస్తులపై సానుకూల దృక్పథంతో స్పందిస్తూ అవసరమైన మార్గదర్శకతతో సహా పూర్తి సమాచారం అందించాలి. సమాచారాన్ని నిరాకరించినప్పుడు దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలి అని సూచించారు. అన్ని శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలని దానికి అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా అధికారులు, సిబ్బంది తో సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ ప్రజల విజ్ఞప్తులకు సకాలంలో స్పందించడం, స్వచ్ఛందంగా ఇవ్వవలసిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచడం, పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ విధులు నిర్వర్తిస్తామని వారు ప్రతిజ్ఞ చేసి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి ౣ, డి సి ఓ రుక్మిణి, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి ౣ, ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, భూగర్భ జల శాఖాధికారి రమేష్ మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

### కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 10:** శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా ప్రజా సహకారంతో పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని కొత్తగూడెం డీఎస్పి అబ్దుల్ రెహమాన్ అన్నారు. జూలూరుపాడు పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా డీఎస్పీ శుక్రవారం సందర్శించారు. సర్కిల్ పరిధిలోని జూలూరుపాడు, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రికార్డులను పరిశీలించారు. ఏడాదికాలంగా ఆయా స్టేషన్లలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ లో ఉన్న కేసుల గురించి వివరాలు తెలుసుకున్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణతో పాటు, అసాంఘిక కార్యక్రమాల పట్ల ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్ఐలకు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఎప్పటికప్పుడు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించని వాహనదారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి ౣ, సబ్ ఇన్స్పెక్టర్ బాధావత్ రవి, చంద్రుగొండ సబ్ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణ, అన్నపురెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఉన్నారు.

# గ్రీస్ లో ఉద్యోగ అవకాశాల కోసం దరఖాస్తు సమర్పించాలి

### జిల్లా ఉపాధి అధికారి శ్రీరామ్

**ఖమ్మం అక్టోబర్ 10, ప్రభాత వార్త** గ్రీస్ లో హాస్పిటాలిటీ, నిర్వహణ, సేవా రంగాలలో 1000 విదేశీ ఉద్యోగ అవకాశాల కోసం దరఖాస్తు సమర్పించాలని జిల్లా ఉపాధి అధికారి కే. శ్రీరామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ద్వారా గ్రీస్ లో హోటల్ మేనేజ్మెంట్ డిప్లొమా/డిగ్రీ కలిగిన వారికి, ప్రభుత్వ అనుమతితో నైపుణ్య ధృవీకరణ పొందిన అభ్యర్థులకు హాస్పిటాలిటీ, నిర్వహణ, సేవా రంగాలలో ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు.అభ్యర్థులకు వేతనం 92 వేల నుంచి లక్షా 22 వేల రూపాయల వరకు అందుతుందని, గ్రీకు భాషలో పరిజ్ఞానం అవసరం లేదని, ఆంగ్ల భాష పరిజ్ఞానం తప్పనిసరి అని, ఉద్యోగదారునికి ఉచిత వసతి, భోజనం, భీమా కల్పించనున్నట్లు అదనపు పని గంటలకు ప్రతి గంటకు 20 శాతం అదనపు వేతనం అందించబడుతుందని ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మరిన్ని వివరాలకు 9440052081, 9440051452 ఫోన్ నెంబర్ల లో సంప్రదించాలని ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**కొత్తగూడెం, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా శుక్రవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపరిండెంట్ రంగ ప్రసాద్, ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగర పరిశుభ్రతపై మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఫీల్డ్ ఇన్స్పెక్షన్

### శానిటేషన్‌లో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 10:** ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దే దిశగా మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఈరోజు ఉదయం నగరంలోని పలు ప్రాంతాల్లో శానిటేషన్ కార్యక్రమాలపై ఫీల్డ్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ కాలువొడ్డు ప్రాంతం, కరుణగిరి బ్రిడ్జ్, వైరా రోడ్ బైపాస్ రోడ్ మరియు బల్లేపల్లి రోడ్డులో జరుగుతున్న శానిటేషన్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. నగర పరిశుభ్రతలో ఎటువంటి నిరక్ష ్యల్లి జరగరాదని సిబ్బందికి స్పష్టం చేశారు.రోడ్లపై ఎక్కడైనా కన్స్రక్షన్ అండ్ డెమోలిషన్ (ది!!దీ) వేస్ట్, చెత్త లేదా ఆక్రమణలు కనిపించిన వెంటనే సంబంధిత వ్యక్తులపై జరిమానాలు విధించాలని ఆదేశించారు. రోడ్ల పక్కన పెరిగిన పొదలను తరచుగా కట్ చేయాలని, రోడ్లపై మట్టి లేదా మురికి పేరుకుపోకుండా నిరంతరం శుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రతి డివిజన్‌లో ఆటో మరియు ట్రాక్టర్ల ద్వారా రోజూ హౌస్ టు హౌస్ గార్బేజ్ కలెక్షన్ తప్పనిసరిగా జరగాలని ఆయన స్పష్టం చేశారు. రోడ్లలో గుంతలు ఉన్న చోట తక్షణమే ఇంజనీరింగ్ విభాగం మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.నగరంలోని అన్ని బ్రిడ్జిలు మరియు డ్రైన్లు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా మానిటరింగ్‌ను కట్టుదిట్టం చేయాలని సూచించారు. నగరంలో నిర్మాణ కార్యకలాపాల సమయంలో రోడ్లపై ఇసుక, కంకర, సిమెంట్ లేదా సి !! డి వేస్ట్ పేరుకుపోకుండా చూడాలని తెలిపారు. ఇకపై రోడ్లపై నిర్మాణ వ్యర్థాలు ఉంచిన బిల్డింగ్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.అలాగే ఫుట్‌పాత్‌లపై ఎవరూ వాహనాలు నిలపరాదని, ప్రజల సౌకర్యం కోసం ఫుట్‌పాత్‌లను పూర్తిగా ఖాళీగా ఉంచాలని సూచించారు. ఫుట్‌పాత్‌లపై వాహనాలు నిలిపిన దుకాణదారులు లేదా యజమానులకు జరిమానాలు విధించాలని ఆదేశించారు.నగర శుభ్రత, రోడ్ల సదుపాయాలు, ప్రజా సౌకర్యాలపై మరింత నాణ్యతతో పనులు జరగాలని అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పని చేయాలని కమిషనర్ పేర్కొన్నారు. ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చగా మార్చడంలో మున్సిపల్ శాఖ పూర్తి స్థాయిలో కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందని ఆయన తెలిపారు.

# డిప్లొమా కోర్సులలో ప్రవేశాలకు 28 లోగా దరఖాస్తులు సమర్పించాలి

### ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 10, ప్రభాతవార్త** ప్రభుత్వ వైద్య కళాశాల, ఖమ్మం నందు డిప్లొమా ఇన్ అనేస్తేషియా టెక్నీషియన్ (30 సీట్లు), డిప్లొమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ (30 సీట్లు) రెండు సంవత్సరాల వ్యవధి గల కోర్సులలో చేరుటకు ఈ నెల 28 సాయంత్రం 5.00 గంటలలోగా దరఖాస్తులు సమర్పించాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.బైపీసీ చేసిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఎంపీసీ, ఇతర అర్హులైన అభ్యర్థులకు తదుపరి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు https://tgpmb.telangana.gov.inలో ఆన్లైన్ లో దరఖాస్తులు పూర్తి చేసి, దరఖాస్తు పత్రాన్ని ప్రింట్ తీసి ధ్రువపత్రాలు జతచేసి ప్రభుత్వ వైద్య కళాశాల, ఖమ్మం కార్యాలయంలో సమర్పించాలని, మరిన్ని వివరాల కోసం ప్రభుత్వ వైద్య కళాశాల ఖమ్మం వెబ్సైట్ https://gmckhammam.org సందర్శించాలని ప్రిన్సిపాల్ ఆ